KSR02B166 C

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఏప్రిల్ 23, 2017

కథా నిలయం
E
శ్రీకాకుళం
ENTERED



ఆ పుస్తకం..
ఈ-బుక్...

బాలీవుడ్ లేడి డాన్

బాలీవుడ్‌లో గ్యాంగ్‌స్టర్ పాత్రల్లో నాయికలు హీరోలతో సమానమైన క్రేజ్ దక్కించుకున్నారు. ఇటీవల విడుదలైన 'బేగమ్ జాన్'లో తన నటనతో లేడీ డాన్‌గా పేరుతెచ్చుకుంది విద్యాబాలన్. పూలన్ దేవి జీవితం కథాంశంగా వచ్చిన చిత్రం 'బ్యాండిట్ క్వీన్'. తర్వాత ఆ తరహాలో కొన్ని చిత్రాలు వచ్చినా ఆ చిత్రంలో పూలన్ దేవి పాత్రలో అద్భుత నటన కనబరిచినందుకుగాను 1996లో జాతీయస్థాయి అవార్డును దక్కించుకుంది సీమా బిస్వాస్. 2010లో విడుదలైన 'ఫస గయేరే ఒబామా'లో గ్యాంగ్‌స్టర్ పాత్ర ద్వారా ప్రేక్షకుల అభిమానాన్ని పోగేసుకుంది నేహా ధూపియా. 2003లో 'సుపారి' చిత్రం ద్వారా నందితా దాస్ కూడా వైవిధ్య నటిగా బాలివుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చేసుకుంది. 'గాడ్ మదర్' చిత్రంలో గృహహింసని తిప్పికొట్టి తీవ్రంగా ప్రతిఘటించిన రామ్‌భి పాత్రని పోషించారు షబానా అజ్మీ. ఆ పాత్రకి మంచి పేరుదక్కింది. ఓ సాధారణ గ్రామీణ మహిళ, భూదందాలకి వ్యతిరేకంగా చేసిన పోరాట నేపథ్యంతో 2011లో వచ్చిన చిత్రం 'షాబిర్'. 'ఖల్లాస్' చిత్రం తర్వాత ఇషా కొప్పికర్‌కి లేడీ డాన్‌గా పేరుతెచ్చింది ఈ చిత్రం. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'డిపార్ట్‌మెంట్'లో గ్యాంగ్‌స్టర్‌గా మధు షాలిని వైవిధ్యమైన నటన కనబరిస్తే 1988లో విడుదలైన 'షేర్‌ని' చిత్రంలో వళ్లుగగుర్పరిచే బందిపోటు పాత్రలో నటించి తన విలక్షణ నటనని చాటుకుంది శ్రీదేవి.

KSR0213166

ENTERED

సేవా





ఆ కుర్రాడు క్లాస్ టాపర్. కుటుంబ పరిస్థితుల కారణంగా చదువుకి దూరమయ్యాడు. పట్టెడు మెతుకుల కోసం కోల్‌కతా నగర వీధుల్లో భిక్షాటన చేశాడు. ఆ డబ్బుతో రిక్షావాలాగా మారి కుటుంబ భారాన్ని భుజాలకెత్తుకున్నాడు. ట్యాక్సీ తోలి తనలాంటి వారికి సాయపడాలనుకున్నాడు. సొంతగా బడికట్టి 400పైగా నిరుపేద విద్యార్థులకు విద్యనందిచడంతోపాటు, అనాధశరణాలయాన్ని నడుపుతున్న ఈ కోల్‌కతా ట్యాక్సీవాలా గురించి మీరూ తెలుసుకోండి.

ఓ ట్యాక్సీవాలా కథ

నిరుపేద కుంటుంబంలో పుట్టిన గాజి జలాలుద్దీన్(60)కి ఏడేళ్లకే చదువు మానుకోవాల్సి వచ్చింది. బతుకు తెరువు కోసం తన కుటుంబంతో కలిసి కోల్‌కతా చేరుకున్నాడు. అక్కడ కూడా పని దొరక్కపోవడంతో భిక్షాటనతో పొట్ట నింపుకోవాల్సి వచ్చింది. కొన్నేళ్లు ఫుట్‌పాత్‌లపైనే నిద్రించాడు. అయినా తను కుంగిపోలేదు. జీవితంలో ముందుకెళ్లాలనుకున్నాడు. భిక్షాటన ద్వారా వచ్చిన డబ్బుతోనే ఒక రిక్షాని కొనగలిగాడు. రిక్షావాలాగా మారి తన కుటుంబానికి ఆసరాగా నిలిచాడు. ఈ వృత్తిలో కొనసాగుతున్నపుడే గాజికి తనలా చదువు మానుకున్న వారికి సాయపడాలనే ఆలోచన వచ్చింది. దానికి తన సంపాదన ఏమాత్రం సరిపోదని తనకి తెలుసు. అప్పుడే తనకి ట్యాక్సీ నేర్చుకోవాలనే ఆలోచన తట్టింది. పట్టుదలతో కొద్ది కాలంలోనే ట్యాక్సీ నేర్చుకున్నాడు. ఓ మంచి ఆశయం కోసం ట్యాక్సీవాలా మారిన గాజి వయసు అప్పటికి 18 సంవత్సరాలు. డ్రైవింగ్ వృత్తిలో కొనసాగుతున్నా ధ్యాస మాత్రం ఆశయంపైనే వుండేది. తనలా ఇంకెవ్వరూ చదువుకి దూరమవ్వకూడదనేది గాజి తాపత్రయం. ట్యాక్సీ నడిపి తను పొదుపు చేసిన డబ్బుతో థాకుర్ చక్ గ్రామంలో 1998లో రెండు గదుల భవనాన్ని నిర్మించాడు గాజి. అలా ఇస్మాయిల్ ఇస్‌రఫీ పేరున ఆ గ్రామంలో తొలి పాఠశాల రూపుదిద్దుకుంది. మొత్తం 22 మంది విద్యార్థులతో మొదలైన ఆ పాఠశాలలో చదువుకునే వారంతా ఆర్థికంగా వెనుకబడిన వారే. ప్రతి రోజూ ఎంతో మందిని తమ గమ్యానికి చేరుస్తున్న ట్యాక్సీ ద్వారా వచ్చే డబ్బుతోనే వారికి కావాల్సిన పుస్తకాలు, బట్టలు, ఆహారం అందించేవాడు గాజి. తొలి నాళ్లలో పిల్లల ఖర్చంతా తనే భరించాల్సి వచ్చేది. కొన్నాళ్లకి తన సేవలగురించి తెలుసుకున్న ట్యాక్సీ ప్రయాణికుల్లో కొందరు ఆర్థికంగా సాయం అందించడం మెదలుపెట్టారు. అలా ఇస్మాయిల్ ఇస్‌రఫీ ఉచిత ప్రాథమిక పాఠశాలని నడిపేందుకు ధైర్యాన్నీ పోగేసుకోగలిగాడు. తక్కువ కాలంలోనే గాజి బడి

జనాదరణ పొందడంతో ఎంతో మంది బాలలు చదువుకునేందుకు ముందుకొచ్చారు. అయితే దూరప్రాంతాల నుంచి ఇక్కడకి వచ్చి చదువుకుంటున్న వారిలో ఎక్కువ మంది అనాథ బాలలే కావడం తనని కలచి వేసేది. అలాంటి పిల్లలకి బడి వద్దే ఆశ్రయం కల్పించాలనుకున్నా అడుగడుగునా అర్థిక ఇబ్బందులు అడ్డుగానిలిచాయి. సాయం కోసం ఎన్ని సార్లు ప్రభుత్వానికి అర్జీ పెట్టినా ఫలితం లేకపోయింది. కొంత కాలం తర్వాత తూర్పు ఠాకుర్ చక్ ప్రాంతంలో ఒకరు పాఠశాల కోసం కొంత భూమిని ఇచ్చేందుకు ముందుకు రావడంతో సున్దర్‌బన్ శిక్షాయతన్ మిషన్ పేరున గురుకుల పాఠశాలని ప్రారంభించాడు గాజి. 16 మంది అధ్యాపకులు పనిచేస్తున్న ఈ రెండు పాఠశాలల్లో ప్రస్తుతం మొత్తం 400పైగా విద్యార్థులు ఉచిత విద్యని అందుకోగలుగుతున్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత విద్యని కొనసాగించడంతో పాటు ప్రభుత్వ కొలువులని పొందుతున్నారు. తక్కువ కాలంలోనే గాజి కృషి చుట్టుపక్కల గ్రామాలకీ పాకేసింది. మరింత మంది దాతలు తనకు సాయం చేసేందుకు ముందుకు రావడంతో 2016లో ఒక ఆనాథశరణాలయాన్ని నిర్మంచాడు. గాజితోపాటు తన కుటుంబం మొత్తం వీటి నిర్వహణ పనుల్లో కొనసాగుతున్నారు. పాతికేళ్లుగా స్కూల్ నిర్వహణలో తనకి సాయపడింది తన సెకండ్ హ్యాండ్ ట్యాక్సీనే అంటాడు గాజి. అర్థికంగా వెనుక పడిన వారికి ఉచితంగా ట్యాక్సీ డ్రైవింగ్‌లో శిక్షణ కూడా ఇస్తున్నాడు. అయితే దానికో షరతుంది. ట్యాక్సీ ద్వారా వచ్చే ఆదాయంలో కాస్త సున్దర్బన్ ఆర్ఫనేజ్ హోమ్‌కి ఇవ్వాలనేదే గాజీ షరతు. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలని ఇటీవలే కోల్‌కతా ప్రభుత్వం నిషేదించడంతో ఓ కొత్త ట్యాక్సీ కొన్నాడు గాజి. ముదురు పసుపుపచ్చ రంగులో వుండే ఈ ట్యాక్సీ పై 'సున్దర్‌బన్ ఆర్ఫనేజ్ స్కూల్ కోసం నడుపుతున్న ఈ టాక్సీ ద్వారా చిన్న చిన్న తప్పులు జరిగితే ట్రాఫిక్ పోలీసులు దయ చూపించాలి' అంటూ రాసున్న కొన్ని అక్షరాలు కనిపిస్తాయి. గాజి మాదిరిగా తన ఇద్దరు కొడుకులు ప్రస్తుతం ట్యాక్సీ నడుపుతూ సామాజిక సేవలో భాగమవుతున్నారు. సుందర్బన్ ఆర్ఫనేజ్ అండ్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా మరింత మందికి సాయపడేందుకు కృషిచేస్తున్నాడు గాజి. ✱

ENTERED
కథా నిలయం
శ్రీకాకుళం

ఇండెక్స్

స్ఫూర్తి...............3
ఇద్దరు పచ్చని మిత్రులు
స్టార్........4
నటన తెలుసు
నవ్వుల్ పువ్వుల్......... 5
వింత లోకం............... 10
ఆన్‌లైన్‌లో పందెం పుల్ల
విజేత..............11
బిలియర్డ్స్ ప్రిన్స్
కవిత్వమ్..............14
'మరణమూ...మధుకరమ్...!
తెలుసా 15
జీన్ జియో..
ఆ పుస్తకం.. ఈ-బుక్...
అట్టమీది కథ...6
ప్రత్యేకం - 12
ఓ దేవదా..!
కథ 16
కొత్త పొద్దు
వివరం...........19
పొడవు మెడ తెగ
కొత్త పుస్తకాలు..............20
సామాజిక స్పృహకు కథారూపం
రుచి.............21
ఉల్లి మజ్జిగ చారు
బాల నేస్తాలు............22
రెడ్ పాండా
పద వికాసం........24



ఘోస్ట్ టౌన్ కోల్మాన్స్కప్

వారం వారం మోస్ట్ అట్రాక్టివ్‌గా వెలుగుతున్నది స్నేహ. గురు చిత్రంలో టామ్ బాయ్ లేడీ రితిక పరిచయం, సమీబియా ఎడారుల్లో ఇసుకలో కూరుకు పోయిన ఊరు, విదేశాల్లో క్రేజ్ సంపాదించిన స్ట్రాంగెస్ట్ కాఫీల్లో మన కెఫిన్ ప్రమాద సంకేతాలు, 60 ఏళ్ల నాటి మాయాబజార్ సినిమా వేడుక, ఉప్పు రైతుల జీవన చిత్రం, ఆరోగ్య సూత్రాలు, డెహ్రాడూన్, ముస్సోరిల మధ్యనున్న హిల్ స్టేషన్ అందాలు, ఫ్లోరిడాలో జీవ వృక్షంగా భ్రమింపచేసిన అనేక జంతువుల ప్రతిరూపాలు ఆశ్చర్యపర్చాయి. ఫీచర్లు అన్నీ ఆసక్తిగా చదివించాయి.

-సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం.

60 ఏళ్ల మాయాబజార్

9-4-17 సంచికలో వచ్చిన మాయాబజార్‌కి 60 ఏళ్లు నన్ను మిక్కిలి ఆకట్టుకున్నది. వంద సంవత్సరాలు దాటినా ఈ చిత్రాన్ని మరువలేము. ఈ చిత్రం విజయానికి కథ, పాత్రకు తగిన హేమా హేమీల్లాంటి నటులే కారణం. కన్నుల పండుగా ఉండే భారీ సెట్టింగులు, చక్కటి సంగీతం మధురాతి మధురమైన పాటలు, పాటకి తగిన బాణీలు, మార్కస్ బార్ట్లే గారి పనితనం ఆ చిత్ర రాజమును వర్ణించటానికి నిఘంటువులోని పదజాలం సరిపోదు. నటులు నువ్వా నేనా అంటూ పోటీ పడుతూ నటించి ప్రేక్షకులని ఓలలాడించారు. దాని ఘనత దర్శకులు కె.వి.వు గారికే దక్కుతుంది. కలరు మాయాబజార్ వచ్చిన తర్వాత ఆ చిత్రం అందం మరింత కళాత్మకంగా ఇనుమడింపజేయబడింది.

-కై.ప నాగరాజు, అనంతపురం.

ఉప్పోయమ్మ ఉప్పు

ఉప్పు రైతుల జీవన చిత్రం గురించి కళ్లకు కట్టినట్టు చూపించిన స్నేహ కవర్ స్టోరీ ఆకట్టుకుంది. తెలుగు సినిమా వైభవాన్ని చిరస్మరణీయంగా చేసిన చిత్రం మాయాబజార్ గురించి తెలిపిన విషయాలు మమ్మల్ని ఆశ్చర్యపరిచాయి. తొలి రోదసి మనిషి ద్వారా కొత్త విషయాలు తెలుసుకున్నాం. కరువు పరిస్థితులని సైతం లెక్కచేయకుండా కళని నమ్ముకుని ముందుకు జీవితంలో ముందడుగేసిన కచ్ మహిళలకి హ్యాట్స్ ఆఫ్. జంతువులన్నీ చెట్టెక్కితే ... అలాంటి చిత్రాలన్నీ అద్భుతాలే. కుదరదు కప్పు కాఫీ, రింగయినా స్క్రీన్ అయినా నవ్వుల్ పువ్వుల్ బాగున్నాయి.

-అన్వేషిత, తెనాలి.



రగ్బీ దుమ్ములేపుతోంది

ఇంకా మన దేశంలో అంతగా ఆదరణ లభించని రగ్బీ క్రీడలో జాతీయ స్థాయి క్రీడాకారిణిగా రాణిస్తూ నేహ పర్దేశి కృషి అభినందనీయం. ఎంత నలుపో, కుదరదు కప్పు కాఫీ, ఆ పాత మధురం మాయాబజార్ విశేషాలు, సృజన జయించింది, ట్రీ ఆఫ్ లైఫ్, తొలి రోదసి మనిషి, కట్టప్ప బహురూపాలు, ప్రోటోకాల్ కథ బాగున్నాయి. కిసుక్కు చిత్రం, నవ్వుల్ పువ్వుల్ నవ్వు తెప్పించాయి.

-శ్రీకాంత్, విజయవాడ.

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

ఇద్దరు పచ్చని మిత్రులు

తనేమో చూపునిచ్చాడు. అతనేమో చేతులయ్యాడు. ఇద్దరూ కలసి నేల తల్లికి ఊపిరినిచ్చారు. చైనాకు చెందిన జియా వెంకీ, జియా హైక్సియాల ఒంటి పేరే కాదు ఇద్దరిదీ ఒకే శరీరంగా ఒక గొప్ప హరితోద్యమం చేస్తున్నారు. చేతులు లేని వెంకీ, అంధుడైన హైక్సియా కొన్ని వేల చెట్లను ఎడారిని తలపించే ప్రాంతంలో నాటి పచ్చదనాన్ని పరిచారు.

మధ్య చైనా ప్రాంతంలోని యే నదీ పరీవాహకం బీడుపడి ఉండేది. పేరుకు నదే కానీ అది చాలా పలుచగా పారేది. గులక రాళ్లు, ఇసుకతో ఎడారిని తలపించేది. కానీ పదిహేనేళ్ల తర్వాత ఇప్పుడది ఓ అడవిలా మారిపోయింది. సుమారు 12 వేల చెట్లతో అది కళకళలాడిపోతోంది. ఆ లెక్క అంత కచ్చితంగా ఎలా చెప్పగలరంటే.. ఒక్కో చెట్టును నాటిన ఇద్దరు మిత్రులకు అవి కన్నబిడ్డల కన్నా ఎక్కువే. ఒక్క చెట్టు లెక్క తప్పినా వారికి ఏదో శోకం కలుగుతుంది. ఆ ప్రాంతానికి దగ్గరలోని యెలీ గ్రామస్తుల ఈ మిత్రులు విభిన్న ప్రతిభావంతులంటే అస్సలు నమ్మలేం. ఒకరి వైకల్యాన్ని మరొకరు తీసిపారేసి కలసికట్టుగా బతుకుతున్నారు. అంతకుముందు ఆ ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుని ఉండేది. వార్తల్లోను కాలుష్య కాసారంగానే పేరుపడి ఉండేది. స్థానిక అధికారుల ప్రోత్సాహంతో ఈ ఇద్దరు మిత్రులు ఆ పేరుని ఎప్పుడో గాల్లో కలిపేశారు. ఇప్పుడా ప్రాంతాన్ని అడవి అంటున్నారు. దగ్గరలోని షిజియాజువాంగ్ నగరాన్ని కూడా ఆ చల్లటి గాలి సేద దీరుస్తోంది. వెంకీ, హైక్సియాల ఈ అసాధారణ జీవితం ముందు సాధారణ వ్యక్తుల్లానే బతుకు బండి నడిపించేవారు. 2000లో ఓ క్వారీ ప్రమాదంలో హైక్సియా కంటి చూపు కోల్పోతే.. మూడేళ్ల వయసప్పుడే వెంకీ విద్యుదాఘాతానికి లోనై రెండు చేతుల్నీ పోగొట్టుకున్నాడు. చాలా ఏళ్లపాటు ఏ ట్రావెల్ ట్రూప్‌లో పనిచేసిన వెంకీ కాలివేళ్లతోనే క్యాలీగ్రఫీని అద్భుతంగా రాయడం నేర్చుకున్నాడు. 2001లో తన తండ్రి చివరిరోజుల్లో తోడుండేందుకు ఆ కళను వదిలిపెట్టేశాడు. ఆ తర్వాత హైక్సియాతో స్నేహం పెరిగింది. పర్యావరణ కాలుష్యంతో సతమతమవుతున్న ఆ ప్రాంత తీరును మార్చాలని సంకల్పించిన ప్రభుత్వ చర్యలు, అవగాహన కార్యక్రమాలతో వారి దృష్టి కూడా అటుగా మళ్లింది. ఒకరికొకరు మిగతా విషయాల్లో సాయపడగలుగుతున్నట్టే అడవిని పెంచే విషయంలోను తోడుగా ఉండగలమనే నమ్మకంతో ప్రాజెక్ట్ చేపట్టారు. గ్రామస్తులు వీరికి ఏడు హెక్టార్ల భూమినిస్తే... అటవీ అధికారులు తొలి పంటకు విత్తుల్ని అందించారు.

పచ్చని రోజు

తెల్లారగానే వెంకీ హైక్సియా ఇంటికెళతాడు. వేలాడుతున్న వెంకీ చొక్కా చేతుల్ని పట్టుకుని హైక్సియా అడవి బాట పడతాడు. మధ్యలో అడ్డొచ్చే యే నదిని దాటేందుకు హైక్సియాను వెంకీ భుజాలనెక్కించుకుని మోసుకెళతాడు. తమ కూడా తెచ్చుకున్న పలుగు, పార, నీట తొట్టెల్ని హైక్సియా మోస్తాడు. మొక్కలెక్కడ నాటాలనే విషయాన్ని వెంకీ గుర్తిస్తే.. దగ్గరలో ఉన్న చెట్లెక్కి హైక్సియా లేత కొమ్మల్ని తుంచి తెస్తాడు. చెట్టు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు పడిపోతాననే భయమేం ఉండదు హైక్సియాకి. వెంకీ నోటి మాటతో... కనిపించకున్నా కాలు ఎక్కడ మోపాలి ఎక్కడ చేతిపట్టునుంచాలనే విషయాల్లో అపనమ్మకమే లేదు. వారి స్నేహం మీద విశ్వాసం అక్కడ బాగా కనిపిస్తుంది. చేతులు లేకున్నా వెంకీ తన గెడ్డం భుజం మధ్య పలుగును ఇరికించి గోయి తోడ తాడు. దానిలో మొక్క వేసి మట్టి నింపి నీటిని తోడటం హైక్సియా పని. ఇలా ఒకరి కొకరు సాయపడుతూ ఓ అడవినే సృష్టించారంటే వారి దృఢ నిశ్చయం, ఆత్మవిశ్వాసం, మానసిక బలం ఎంత గొప్పవో అర్థమవుతుంది. 2002లో ప్రారంభించిన ఈ హరితోద్యమంలో 12 వేలకు పైగా చెట్లను వారు నాటడమే కాదు రోజు బాగోగులు చూసుకుంటూ పెంచుతున్నారంటే వారి శక్తి ఏంటో తెలుస్తుంది. సాధారణ వ్యక్తుల కంటే వీరి శక్తి ద్విగుణీకృతమని గ్రామస్తులు గొప్పగా చెప్పుకుంటారు. ఏడాదికి 800 చెట్లను నాటి సాకాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దఫా పంట కరువుకు ఎండిపోయింది. ఆ ప్లాంటేషన్ నుంచి ఏమి లాభం రాలేదు. కానీ మొదటి కష్టం నుంచి వారికేదో తృప్తి కలిగింది. గ్రామానికి, పర్యావరణానికి తమ వంతు సాయం చేస్తున్నామన్న ఆ తృప్తే వారినలా పదిహేనేళ్లుగా అడవికి కట్టుబడేలా చేసింది. వెంకీ, హైక్సియాలు చెట్లనే కాదు తమ మనోబలాన్ని, గ్రామస్తుల్లో పర్యావరణ స్పృహను కూడా పెంచారు. వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయ్యే పిల్లలు గుండెల నిండా హాయిగా ఊపిరి తీసుకుని చెంగు చెంగున గెంతుతూ ఆడుకుంటే చూడాలనేది ఈ యాభైల తాతల పలవరింత.



నటన తెలిసిన హీరోయిన్ అనే మాట పొగడ్తకు వాడటం ఎక్కువైపోయింది. హీరోయిన్ నటించడానికి స్కోపున్న పాత్రలు వస్తున్నాయా అనేదే ప్రశ్న. చాలామంది హీరోయిన్లు మొదట గ్లామర్ డాల్స్‌గా విసుగుతెప్పించినా ఆ తర్వాత అద్భుత పాత్రల్లో జీవించి లేడీ సూపర్‌స్టార్‌లుగా పేరు తెచ్చుకున్నారు. హెబ్బాకు ఇలాంటి అవకాశం వస్తే అలానే ప్రూవ్ చేసుకుంటుందేమో. అంతవరకు తనకు అవకాశమున్నంత మేర నటన తెలిసిన హీరోయిన్‌గా మంచి మార్కులే వేయించుకుంటోంది. తన నటనతో పాత్రలకు లేని వెయిటేజీని పెంచుతోంది.



నటన తెలుసు

ముంబైకి చెందిన హెబ్బా తొలుత మోడలింగ్‌లోకి వెళ్లింది.

◈ ఈ రంగానికి అస్సలు సంబంధం లేని కుటుంబం కావడంతో తల్లిదండ్రుల సూచనతో చదువునూ పూర్తి చేసింది.

◈ అప్పుడే షోబిజ్ రంగంలోని తళుకుబెళుకులు వాస్తవ జీవితానికి మధ్య వైరుధ్యాల్ని స్పష్టంగా తెలుసుకుంది.

◈ జీవితంలో బ్యాలెన్స్ ముఖ్యమని నమ్మే హెబ్బా కెరీర్ చాయిసెస్‌ను చాలా జాగ్రత్తగా తీసుకుంది.

◈ దక్షిణాది సినీ పరిశ్రమ మీద ఎక్కువ దృష్టి నిలిపి తొలుత తమిళ చిత్రం 'తిరుమానమ్ ఎనుమ్ నిక్కా' (2014)లో నసీమా పాత్రలో నటించింది.

◈ కానీ తమిళ చిత్రాని కంటే ముందే ఆమె నటించిన మరో కన్నడ చిత్రం 'అధ్యక్ష' ముందుగా రిలీజ్ అయ్యింది.

◈ అంతకు ముందు తాను చేసిన ఓ బంగారు ఆభరణాల యాడ్‌కు మంచి స్పందన రావడంతో పాటు సినీరంగం దృష్టి పడటంతో ఆ అవకాశం దక్కింది.

◈ ఆ తర్వాత తెలుగు చిత్రం 'అలా ఎలా'లో మంచి పాత్రే లభించింది.

◈ ప్రముఖ దర్శకుడు సుకుమార్ అందించిన కథతో తెరకెక్కిన 'కుమారి 21ఎఫ్' (2015)లో అవకాశం కూడా ఆమె నటనా ప్రతిభను చూసే దక్కింది.

◈ ఆ చిత్రంలోని పాత్రతో తెలుగు యువ ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యింది.

◈ సినిమాలోని 80 శాతం ఆ పాత్రే తీసుకుంటుంది. అంటే లీడ్ రోల్ కన్నా ఎక్కువే. ఆ పాత్రకు జీవం తేవడంలో హెబ్బా సక్సెస్ అయ్యింది.

◈ గ్లామర్ విషయంలో తన పరిధులు బాగా తెలిసిన హెబ్బా అభినయంతోనే అందర్నీ ఆకట్టుకుంటోంది.

◈ 'ఈడో రకం... ఆడో రకం', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'నాన్నా నేను నా బాయ్‌ఫ్రెండ్స్' చిత్రాలతో గతేడాది బిజీబిజీగానే గడిపింది.

◈ ఇప్పుడు విడుదలైన 'మిస్టర్'తోపాటు ఇదే ఏడాది 'ఏంజెల్', 'అంధగాడు' చిత్రాలతోను సందడి చేస్తోంది.

◈ హెబ్బాకు బాగా నచ్చిన చిత్రాల్లో 'నాన్నకు ప్రేమతో' ఒకటి. మాధురీ దీక్షిత్‌ను అభిమానించే హెబ్బా మంచి డ్యాన్సర్ కూడా.

◈ తాను నటించిన చిత్రాల్లో 'అలా ఎలా' బాగా ఇష్టమని, అందులోని పాత్ర తీరుకు తన నిజ జీవితం బాగా కనెక్ట్ అవుతుందని చెప్పింది.

◈ సాటి నటులు సమంత, రెజీనాల నటనను హెబ్బా ఇష్టపడుతుంది. హాలీవుడ్ నటి స్కార్లెట్ జోహాన్సన్ అంటే ప్రాణం.

◈ సినిమాల్లోకి రాకుంటే జర్నలిజం దిశగా కెరీర్‌ను మలుచుకునేదట.

నవ్వుల్ - పువ్వుల్

పనిష్మెంట్

సుశీల : లెక్చరర్‌కిచ్చి పెళ్లి చేసి నా గొంతు కోసాశారు అంది అమ్మతో...
తల్లి : ఏమైందమ్మా నిన్నేమన్నా వేధిస్తున్నాడా...??
సుశీల : నిన్న వంకాయ కూరలో ఉప్పు ఎక్కువ వేశానని పది సార్లు అదే కూర చేయమని చెప్పాడు.



అతితెలివి

మొదటి వెంగళప్ప : నీకు తమ్ముడు పుట్టాడటగా ...
రెండో వెంగళప్ప : పుట్టింది నాక్కాదు మా అమ్మకు.
మొదటి వెంగళప్ప : ఓహో మీ అమ్మకు తమ్ముడు పుట్టాడా

కొత్త కుర్చీ

సుబ్బారావు : ఏంట్రా కొత్త కుర్చీ ఎప్పుడు కొన్నావ్?
వెంగళ్ : నేను కొనలేదురా.... నిన్న ఇంటర్వ్యూకి వెళ్ళానా అక్కడ టేక్ యువర్ సీట్ అన్నారు. అందుకే ఇంటర్వ్యూ అవ్వగానే నాతోపాటే తీసుకొచ్చేసా.

దొంగ దొరికాడు

సుబ్బారావు : మీఇంట్లో పడిన దొంగను ఎలా పట్టుకున్నారు?
అప్పారావు : మేమెక్కడ పట్టుకున్నాం. తనే దొరికి పోయాడు.
సుబ్బారావు : అదేలా??
అప్పారావు : మా వంటింట్లోకి వెళ్లి ఆవకాయ జాడీ మూత తీశాడు... అంతే తుమ్మీ తుమ్మీ అక్కడే కూలబడ్డాడు.

కిసుక్కు

టీచర్ : పరీక్షలో ఒక్కో ప్రశ్నకు సమయం పది నిమిషాలు మాత్రమే!
చింటు : మరి జవాబుకి టీచర్...?!

అతిమరుపు

టీచర్ : చింటు బోర్డ్ మీద యాభై అయిదు అంకె రాయి.
చింటు బోర్డు వద్దకి వచ్చి ఏం రాయకుండా వుండిపోయాడు.
టీచర్ : ఐదు పక్కన ఐదు రాయి.
చింటు ఒక ఐదు రాసి అలా నిలబడిపోయాడు.



టీచర్ : అదేంటి ఏం రాయకుండా అలా నిలబడిపోయావ్.
చింటు : ఐదుకి ఏ పక్క ఇంకో ఐదు రాయాలో తెలీక ఆలోచిస్తున్నా.....



నాకు నచ్చిన చిత్రం

ఇల్లస్ట్రేటర్ : జాన్ హోల్‌క్రాఫ్ట్

సేకర్త - పి. బాలు, గుణదల

కిసుక్కు సిత్రం

రూల్స్ గీల్స్ జాన్తా నై..!



అట్టమీది కథ

పుస్తకాలు అనుభూతులను సృష్టించి మరీ వాటిని మనతో పంచుకునే నేస్తాలు. పుస్తకాలు దారులని పుట్టించి మరీ వాటిపై మనలను నడిపే రాస్తాలు. పుస్తకాలు అజ్ఞానాన్ని చెండాడే అస్త్రాలు.. జ్ఞానాన్ని వ్యాప్తి చేసే శాస్త్రాలు. పుస్తకాలు మన చదువుకి ఆనవాళ్ళు.. మన మేధకు నకళ్ళు. పుస్తకాలు మనుషులను మనుషులుగా ఉంచగలిగే సూత్రాలు. మనిషి ఒంటరిగా ఉండలేని జీవి. అతనికి ఒక తోడు అవసరం. ఆ తోడు మరో వ్యక్తి కావచ్చు, ఒక జంతువూ కావచ్చు, ఒక మొక్కా ఒక ప్రకృతే కావచ్చు. లేదా ఒక పుస్తకమే కావచ్చు. అదీ పుస్తకానికున్న విలువ. మానవుడి చేతే సృష్టించబడి, మానవుడికే తోడు కాగలిగిన శక్తి దాని ప్రత్యేకత. ఆ పుస్తకం సుమేరియన్ల మట్టి ట్యాబ్లెట్ల నుంచి నేటి ట్యాబ్‌ల వరకు ప్రస్థానాన్ని సాగిస్తోంది. ఆ మార్పుల గురించే ఈ వారం అట్టమీది కథ.

ఆ పుస్తకం.. ఈ-బుక్...

- డా. కాకర్లమూడి విజయ్

ఒక పుస్తకం బయటకి రావాలంటే ఒక మానవ మస్తిష్కం నుండి ఒక అంశం, ఒక ఆలోచన, ఒక అనుభూతి, ఒక అనుభవం, ఒక విశ్లేషణ, ఒక సృజన వెలికి రావాలి. అంతే కాకుండా అందుకు తగ్గ అలంకరణ, చిత్ర రచన, అందమైన ముద్రణ, ఆకర్షణీయ మైన ప్రచురణ ....ఇలా ఎన్నో ఇతర అంశాలు కూడా ముడిపడి వున్నాయి. ఇన్ని అంశాలు వున్నా, వచ్చిన పుస్తకాన్ని 'చదవడం' అనేదే అసలు వేడుక. ఇన్ని వేడుకలకు గుర్తింపుగా , పుస్తక ప్రచురణను, పుస్తక పఠనాన్ని, కాపీరైట్‌ని ప్రోత్సహించే దిశలో యునెస్కో ప్రపంచ పుస్తక దినోత్సవం లేదా అంతర్జాతీయ పుస్తక దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. యూకే, ఐర్లాండ్‌లో మార్చ్ మొదటి గురువారం నాడు ఈ దినోత్సవాన్ని పాటిస్తారు. కానీ మిగతా చోట్ల మాత్రం ఏప్రిల్ ఇరవై మూడవ తేదీన జరుపుతారు. ఇదే తేదీని ఎంచుకోవడంలో ఒక గమ్మత్తు వుంది. తమ విశిష్ట రచనలతో పుస్తక ప్రపంచాన్ని పరిపుష్టం చేసిన షేక్స్పియర్, విలియం వర్డ్స్‌వర్త్ వంటి మహామహులైన రచయితలు ఇదే తేదీన పరమపదించారు. మొదటిసారి ఈ దినోత్సవం 1995లో జరిగింది. యునెస్కో ప్రకారం పుస్తకం అంటే దిన, వార, మాస వంటి పత్రికలు కాకుండా, కనీసం 49 పేజీల (అట్టలు మినహాయించి) ముద్రించినది.

పుస్తకాలు హస్తభూషణం అన్నా, అవి అందం కోసం, ఆనందం కోసం రూపొందవు, కానీ అవి ఇంటికి అందాన్నీ, మనసుకు ఆనందాన్నీ ఇస్తాయి. పుస్తకాలు కేవలం విజ్ఞానాన్ని మాత్రమే ఇవ్వవు. కొన్ని పుస్తకాలు ఆసక్తిని కలిగిస్తాయి, ఇంకొన్ని ప్రోత్సాహాన్నిచ్చి, ప్రేరేపిస్తాయి కూడా. అసలు కొన్ని పుస్తకాలు మన దృక్పథాన్నీ, అవగాహననూ, ఆలోచన సరళినీ, విశ్లేషణ విధానాన్నీ, ఏకంగా వ్యక్తిత్వాన్నే మార్చగల శక్తి కలిగి వుంటాయి. కాకపోతే అటువంటి మంచి పుస్తకాలను గుర్తించగల శక్తి మనకి వుండాలి. స్నేహితులు చాలామంది ఉంటారు, కానీ వారిలో మనకు నచ్చిన వారితోనే ఏ విధంగా సుదీర్ఘకాలం కలిసి ఉంటామో, ఆ విధంగా మంచి పుస్తకాన్ని గుర్తించాలి. అన్ని పుస్తకాలూ ఒకలా వుండవు. ఫ్రాన్సిస్ బాకన్ చెప్పినట్టు, 'కొన్ని పుస్తకాలను రుచి చూడాలి, ఇంకొన్నిటిని మింగాలి, మరికొన్నిటిని

బాగా నమిలి, అరగదీసుకోవాలి'. ఒక మంచి పుస్తకం ఆలోచింపచేస్తుంది. తనతో తీసుకువెళు తుంది. తనలో దాచుకుంటుంది. సంచలనాన్ని సష్టిస్తుంది. విప్లవాన్ని రగిలిస్తుంది. ఫలానా విషయం కోసమైనా, ఫక్తు కాలక్షేపం కోసమైనా, విజ్ఞానం కోసమైనా, వినోదం కొరకైనా, మేధకు పదును పెట్టాలన్నా, వ్యక్తిత్వం రూపొందించుకోవాలన్నా పుస్తకాలు మంచి నేస్తాలు. మనిషిని ప్రభావితం చేయగల శక్తులు మూడున్నాయి: మంచి గురువు, మంచి స్నేహితుడు, మంచి పుస్తకం.

చదువుతున్నారా..!

ఆధునిక సమాజంలో ప్రాధాన్యతలు మారాయి. వేగం, చదువులు (తరగతులలో), ఉద్యోగాలతో తీరిక లేకపోవడంతో పాటు ప్రపంచం మొత్తం చేతి వేళ్ళ కిందికి తెచ్చిన టెక్నాలజీ కారణంగా పుస్తకాలు చదవడం అనేది గణనీయంగా తగ్గిందనే చెప్పుకోవాలి. ఒకప్పుడు వీధికొక్క లెండింగ్ లైబ్రరీ వుండేది. అక్కడ వార, మాస పత్రికల కంటే నవలలకే ఎక్కువ డిమాండ్ వుండేది. ముఖ్యంగా యువతలో. ఇప్పుడు అటువంటి లైబ్రరీలు లేవు. కారణం, చదివే వాళ్ళు లేకపోవడమే. సాధారణ లైబ్రరీలకు కూడా తీరుబడిగా వున్నా పెద్దలు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పిల్లలు వెళ్తున్నారు. పుస్తకాలు చదివేవాళ్ల తరం అంతరించి పోతోంది అనుకునే వాళ్ళు వున్నా, పుస్తక ప్రదర్శనలు, వాటికి హాజరయ్యే ప్రజలు మాత్రం తగ్గడం లేదు. కొత్త పుస్తకాలు పుట్టుకొస్తున్నాయి కానీ కొత్తగా పుస్తకాలు చదివే వాళ్ళు తయారౌతున్నారా అనేదే ప్రశ్న. పుస్తక ప్రదర్శనల్లో కూడా వాస్తు, జాతకం, వ్యక్తిత్వ వికాసం, ఇతర పోటీ పరీక్షల పుస్తకాలు ఎక్కువయ్యాయి. మంచి నవలలు, కథా సంకలనాలు, వ్యాఖ్యానాలు, వ్యాసాలూ, కవితలు ఇతర రచనా ప్రక్రియలూ అసలు పుట్టడమే తక్కువయ్యాయి. పుస్తకాలు బాగా చదివే వీలు యువతకే ఎక్కువ. కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో వారి ఆసక్తి ఇంకెక్కడో వుంది. సామాజిక మాధ్యమాల్లో శుష్క కాలక్షేపాలు ఎక్కువయ్యాయి. వాటిమీదే ఎక్కువ కాలం ఖర్చు చేస్తున్నారు. అవన్నీ అప్పటికప్పుడు ఊపునిచ్చే పంచదార నీళ్ళ వంటివే గానీ, వొంటికి సత్తువ నిచ్చే పోషక పదార్థాల వంటివి కావు కదా.

తమతో పాటు...

పుస్తకాల ప్రస్థానం బహు సుదీర్ఘమైంది. ఇప్పటి మన అవగాహన ప్రకారం క్రీస్తు పూర్వం 3500 ఏళ్ళ క్రితం దక్షిణ మెసొపొటేమియాలో నివసించిన సుమేరియన్‌లు అనబడే ప్రాచీన జాతి ప్రజలు తొలిసారి తమతో పాటు తీసుకుపోగలిగే విధంగా బొమ్మలను (అప్పటి భాష అదే!) బంక మన్ను పలకలపై పుల్లల వంటి కలామస్ అనే పరికరాలతో గట్టిగా గీసి, ఆ పలకలను నిప్పులో కాల్చి దీర్ఘకాలం ఉండేలా చేశారు. బహుశ అదే తొట్టతొలి ముద్రణ ప్రక్రియగా ఎంచవచ్చు.

క్రీస్తుపూర్వం 2400లో పాపిరస్‌పై రాసిన శకలాలు ఇటీవలే బయటపడ్డాయి. అయితే అటువంటి పాపిరస్ చుట్టలు క్రీస్తుపూర్వం 3100లోనే వాడకంలో వున్నట్టు చరిత్రకారులు చెబుతారు. పాపిరస్ అనే మొక్క నుండి తయారైన కాగితం వంటి పొరపై సన్నని పుల్లలతో రాసేవారు. ఈ పాపిరస్‌ను గ్రీకులు రోమన్ల కంటే కొన్ని వందల ఏళ్ళ క్రితమే ఈజిప్షియన్లు వాడకం ప్రారంభించారు. అయితే అప్పట్లో పాపిరస్ కాగితాలను చిన్న చిన్న పేజీల లాగా కాకుండా వరుసగా, ఒకదాని తరువాత ఒకటిగా అతికించి, పొడవైన స్క్రోల్ తయారు చేసేవారు. ఈజిప్షియన్ రాజు రామ్సెస్ చరిత్ర ఏకంగా 40 మీటర్ల పొడవుంది! ఈ పద్ధతిలో రాయడం క్రీస్తు శకం ఎనిమిదవ శతాబ్దం వరకూ విరివిగా వాడుకలో వుండేది.

మేకల, గొర్రెల, దూడల చర్మం నుండి చేయబడిన పార్చ్మెంట్ అనే పల్చని పొర పాపిరస్‌కు ప్రత్యామ్నాయంగా వాడకంలోకి క్రీస్తు పూర్వం 500–200 మధ్యలో వచ్చింది. క్రీ.పూ. 116–27ల మధ్య కాలంలో నివసించిన వార్రో అనే రోమన్ రచయిత ప్రకారం పాపిరస్ కొరత కారణంగా పార్చ్మెంట్‌ను కనుగొన్నారట.

క్రీ.పూ. 200 సంవత్సరాల కాలంలో రోమన్లు,

ఈ-విధంలో...



పుస్తకాలు కూడా రూపాంతరం చెందుతున్నాయి. పుస్తకం అంటే కాగితం పైన ముద్రించి, చక్కగా బైండ్ చేసినవి అని అనుకునే రోజులు పోతున్నాయి. ఇప్పుడు 'ఈ-బుక్స్' వచ్చాయి. వీటినే ఎలెక్ట్రానిక్ బుక్స్ అంటారు. సెల్‌ఫోన్లలో సైతం కొన్ని వందల పుస్తకాలని ఈ రూపంలో దాచుకుని చదువుకోవచ్చు. ఇది వినడానికి బాగానే వుంది కానీ, ఎలెక్ట్రానిక్ పరికరాలలో చదవడం అంత వెసులుబాటుగా వుండదు. పైగా, ఒక ముద్రించిన పుస్తకాన్ని చేతిలో పట్టుకుని, కుర్చీలో చేరబడి, ఒక్కో పేజీ వేలితో తిప్పుతూ చదువుకోవడంలో వుండే తృప్తి ఇన్స్టంట్ ఫుడ్ లాంటి ఈ-బుక్స్‌లో ఉండదు. సరే, పద్ధతి ఏదైనా పుస్తకం చదవబడటం ముఖ్యం అనుకుంటే కొంతవరకు ఈ-బుక్స్ మెరుగే (కానీ ఓ ఐదారు వందల పేజీల నవలను పూర్తిగా ఈ-బుక్స్‌లో చదవడం అనుమానమే!). నిజానికి ఇప్పుడు ఈ-బుక్స్ వ్యాపారం కూడా బాగా దెబ్బతిన్నట్టే కనిపిస్తోంది. అంటే ముద్రణ పుస్తకానికి మంచి రోజులు వచ్చినట్టే అనుకోవాలి. ఇంటి నిండా బోలెడు పుస్తకాలు అన్న వారింట్లో చూస్తే అన్నీ వాళ్ళ పిల్లలకు సంబంధించిన పోటీ పరీక్షల పుస్తకాలే వుంటాయి. మరి ఆటువంటి పుస్తకాలేవీ చదవడం కిందికి రావా అంటే రావనే చెప్పాలి. పుస్తకాన్ని చదవడం ఒక అనుభవం.. ఒక అనుభూతి. ఒక కొత్త లోకాన్నీ, ఒక కొత్త వాతావరణాన్ని ఆవిష్కరించే సాధన. ఒక కొత్త ఆలోచనకు అక్షర రూపం. వర్తమాన వ్యవస్థను అచ్చొత్తి, దానిని భావి తరాలకు చరిత్రలా చేరవేసే నిధి. మానవ సృజన కు, కల్పనా శక్తికి కాలాతీత రుజువు.

గ్రీకులు మైనంతో పలకలను తయారు చేసారు. వాస్తవానికి చెక్క పలకలను మైనపు పూత పూసి సన్నని మొనతో రాసేవారు. దీనితో లాభం ఏమిటంటే, రాసిన దాన్ని చెరిపి, మళ్ళీ మళ్ళీ రాసుకునే వీలు ఉండటం. ఈ పలకలను ఒక వైపు కలిపి పేజీల లాగా అతికించేవారు కూడా. బహుశ ఇదే తొలి బౌండ్ పుస్తకం. ఈ తరహా పుస్తకాన్ని కోడెక్స్ అనేవాళ్ళు. ఇది యూరప్‌లో బాగా ప్రాచుర్యంలో వుండేది.

క్రీ.శ. 105లో కాయ్ లున్ అనే చైనీయుడు కాగితం తయారీని కనుగొన్నాడు. అతను చెట్ల బెరడు, పాత బట్ట పీలికలు, చేపల వలలు వంటివన్నీ కలిపి గుజ్జు తయారు చేసి, దానితో కాగితం చేసాడు. రాయడానికి వాడిన కాగితం క్రీ.పూ. 8లోనే వున్నట్టు ఆధారాలు లభించాయి. కానీ కాగితాన్ని రాయడానికి కాకుండా అట్టల లాగా వాడటం క్రీ.పూ. 200 నుండే ఉండేదట.

క్రీ.శ. 1501లో తొలి పేపర్ బ్యాక్ పుస్తకం తయారయ్యింది. చిన్న సైజులో ఉన్న ఈ పుస్తకం ఇప్పటి పేపర్ బ్యాక్‌లకు ఆద్యం.

భాషతో పాటే పుస్తకం

మానవుడి పరిణామ క్రమంలో భాష చాలా కీలకమైన మలుపు. ఆ మలుపు ఎక్కడ, ఎప్పుడు తిరిగిందో తెలియదు గానీ, మొత్తానికి తమను తాము ఎదుటివారికి వ్యక్తపరచుకోవడానికి వీలుగా భాష పుట్టింది. క్రమంగా మానవుడి ఆలోచనలు, ఊహలు, ఉద్వేగాలు, కలలు, కథలు చెప్పుకోవడమే కాక రాసుకోవడానికి రాత పుట్టింది. అది ఆదిమానవుడి గుహలలో ముతక గీతే కావచ్చు, ఈజిప్షియన్ల చిత్ర రాతే కావచ్చు, ఆంధ్రుల తాళ పత్రాల పై గంటపు చేతే కావచ్చు, మాట కన్నా రాత పది కాలాల పాటు నిలిచి ఉంటుందన్న వాస్తవం రాత వల్లే తెలిసింది.



మట్టి పలకల నుండి బౌండు పుస్తకాలను దాటి ఈ-బుక్స్ వరకూ పుస్తక ప్రస్థానం సుదూరం సాగి వచ్చింది. రాత వల్ల లిపి పుట్టింది. అందుకు అనువైన కలం పుట్టింది, కాగితం పుట్టింది. పూర్వం గ్రీకులు మైనం పూసిన ప్లేట్లపై పదునైన పరికరంతో రాయడం ఆరంభించారు. రాసే పరికరాల కొరకు వాళ్ళు లోహం, దంతం వాడేవాళ్ళు. అవే వాళ్ళ కలాలు. చైనీయులు ఇంకొంచెం ముందుకు వెళ్ళి, సిరాను కనుగొన్నారు. చమురు ప్రమిదల పొగలోని మసి, గాడిద చర్మం నుండి జిలాటిన్ అనే పదార్థాన్నీ, కస్తూరి జింక నుండి సుగంధాన్నీ కలిపి సిరాను కనిపెట్టారు. దానినే ఇప్పుడు 'ఇండియన్ ఇంకు' అంటున్నారు. క్రీస్తు పూర్వం రెండు వేల సంవత్సరాల క్రితం కనిపెట్టిన ఈ సిరా మరో వెయ్యి సంవత్సరాలకు మంచి ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇతర ప్రాంతం వాళ్ళు కూడా రకరకాల మొక్కల రసాలతో, ఖనిజ ద్రావకాలతో సిరాను తయారు చేసి వాడటం మొదలెట్టారు. క్రీస్తు శకం నాలుగు వందల ఏళ్ళ నాటికి మేలు రకం సిరా రూపొందింది.

కాగితమూ.. కలమూ...

క్రీస్తు పూర్వం రెండు వేల ఏళ్ళ క్రితం ఈజిప్టులో పాపిరస్ అనేదే మనకు తెలిసిన అతి ప్రాచీన 'కాగితం'. కాగితం, సిరా దొరికాక, రోమన్లు వెదురు ముక్కలతో కలం తయారుచేసారు. కలప గుజ్జుతో కాగితం చైనాలో కనుగొని, దానిని సుమారు ఆరు వందల ఏళ్ళ పాటు రహస్యంగా ఉంచారు. యూరప్‌లో పద్నాలుగవ శతాబ్దంలో కాగితం మిల్లులు మొదలైన తరువాత కాగితం వాడకం ఊపందుకుంది.

మొట్టమొదటి 'నిజమైన' అక్షరాలు క్రీస్తు పూర్వం 1800 – 1300ల మధ్య సెమెటిక్ ప్రజలు అభివద్ధి చేశారని అంటారు. నోటితో వచ్చే శబ్దాలను యథావిధిగా సూచించే అక్షరాలు రాయడం అదే ప్రథమం. ఆ తరువాత గ్రీకు అక్షరాలూ, వాటి ఆధారంగా రోమన్ అక్షరాలూ వచ్చాయి. ఇప్పుడు మనకు తెలిసిన ఆంగ్ల అక్షరాలు రోమన్ అక్షరాల నుండే వచ్చాయి. మన దేశంలో అక్షరాలు ఆరామిక్ లిపి నుండి పుట్టాయని అంటారు.

అచ్చొచ్చింది

రాతకి అన్నీ సమకూరినా, రాసిందే పదే పదే రాయడం అంటే ఇబ్బందే కదా. ఆ ఇబ్బందికి పరిష్కారంగా పుట్టిందే ముద్రణ. అది మొదలు సమాచార వ్యాప్తిలో విప్లవమే పుట్టిందని చెప్పుకోవచ్చు. మొదటి ముద్రణ యంత్రం కూడా చైనాలోనే తయారైంది. చెక్క ముక్కపై ఉబ్బెత్తుగా అక్షరాలను చెక్కి, వాటిపై సిరా పూసి, దానిని కాగితంపై నొక్కి పట్టి అచ్చు వొత్తే పద్ధతి అక్కడే మొదలైంది. క్రీస్తు శకం 1045లో బైషెంగ్ అనే అతను కదిలే ముద్రణ యంత్రాన్ని రూపొందించాడు. ప్రతి అక్షరానికీ ఒక అచ్చు కావలసి వచ్చింది. కానీ చైనా భాషలో అసంఖ్యాకంగా ఉన్న అక్షరాల కారణంగా ఆ యంత్రం పెద్దగా అభివృద్ధి జరగలేదు.

చుట్టలు తిరిగి...

క్రీస్తు శకం మొదటి సంవత్సరంలో రోమన్లలో ధనికులు చరిత్ర, వేదాంతం, కళలకు సంబంధించిన 'పుస్తకాలను' చదివేవాళ్ళు. కానీ ఆ పుస్తకాలు ఇప్పుడు మనకు తెలిసిన రూపంలో కాకుండా పొడవాటి చుట్టలుగా చుట్టి ఉండేవి. కొన్నైతే ఏకంగా 52 అడుగుల వరకూ ఉండేవి. అటువంటి 'స్క్రోల్' ని చదవాలంటే కుడి చేతిలో పట్టుకుని, ఎడమ చేతితో లాగుతూ చదవ వలసి వచ్చేది. అయితే పాపిరస్ దీర్ఘకాలం మన్నే పదార్థం కాదు. గ్రీకులు ఇంకో రకం పదార్థాన్ని వాడటం ప్రారంభించారు. పార్చ్‌మెంట్ అనేది శుభ్రం చేసి,

పుస్తక ప్రస్థానం

క్రీ.పూ. 3500 – మట్టి పలకలపై సంకేత రాతలు

క్రీ.పూ. 2400 – పాపిరస్ స్క్రోల్‌లు

క్రీ.పూ. 600 – రాయడం అభివ ద్ధి

క్రీ.పూ. 500 – 200 – పార్చ్మెంట్

క్రీ.పూ. 200 – మైనపు పలకలు అభివ ద్ధి

క్రీ.శ. 105 – కాగితం అభివ ద్ధి

క్రీ.శ. 400-600 – పుస్తకాలలో బొమ్మలు గీయడం

క్రీ.శ. 868 – మొట్టమొదటి పుస్తకం ముద్రించబడింది

క్రీ.శ. 1041-1230 – మొట్టమొదటి కదిలే ముద్రణ యంత్రం

క్రీ.శ. 1250 – మొదటి బ్లాక్ ముద్రణ

క్రీ.శ. 1455 – గుటెన్బర్గ్ బైబిల్

క్రీ.శ. 1995 – ఆన్ లైన్ లో పుస్తకాల అమ్మకం

క్రీ.శ. 2000-2006 – ఈ-బుక్స్ ఆరంభం

క్రీ.శ. 2007 – కిన్డిల్ (మొదటి ఈ-బుక్ రీడర్)

ప్రపంచ పుస్తక రాజధాని

- ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవంగా, ప్రపంచ పుస్తక, కాపీ హక్కుల దినంగా జరపాలని, ఆ రోజున పలు రచయితలు, ప్రచురణకర్తలనే కాకుండా ఉపాధ్యాయులను, పాఠకులను కూడా గౌరవించాలని యునెస్కో సూచించింది. అంతే కాకుండా ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా ప్రపంచంలోని ఒక ప్రముఖ నగరాన్ని 'ప్రపంచ పుస్తక రాజధాని'గా ప్రకటిస్తోంది కూడా. రిపబ్లిక్ ఆఫ్ గినీలోని 'కొనాక్రీ' నగరాన్ని 2017 సంవత్సరానికి, 2018 సంవత్సరానికి గ్రీస్‌లోని ఏథెన్స్ నగరాన్ని ప్రపంచ పుస్తక రాజధానిగా ఇప్పటికే ప్రకటించింది.
- ప్రపంచంలోనే మొట్టమొదటి పుస్తకాన్ని 8వ శతాబ్దంలో చైనాలో ముద్రించారు. అప్పట్లో ముద్రణకు చెక్క పలకలను వాడారు. 14వ శతాబ్దంలో కొరియా కూడా పుస్తకాలను ముద్రించడం మొదలెట్టింది.
- 'టీనీ టెడ్ ఫ్రమ్ టర్నిప్ టౌన్' అనే పుస్తకం ప్రపంచంలో అతి చిన్న (సూక్ష్మ అనాలేమో) పుస్తకంగా గుర్తింపు పొందింది. 30 పేజీల ఈ పుస్తకం సైజు 70 మైక్రోమీటర్లు. దీన్ని చదవడానికి సూక్ష్మ దర్శిని.. అదీ మామూలిది కాదు, ఎలెక్ట్రాన్ మైక్రో స్కోప్ అవసరం.
- అమెరికాలోని 'లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్'లో 16 కోట్లకు పైగా పుస్తకాలు వున్నాయి. యూకేలోని బ్రిటిష్ లైబ్రరీలో 15 కోట్ల పుస్తకాలున్నాయి. మనదేశంలోని అతి పెద్ద గ్రంథాలయం అయిన కోల్‌కతాలోని జాతీయ గ్రంథాలయంలో 26 లక్షలకు పైగా పుస్తకాలు వున్నాయి. ఢిల్లీ పబ్లిక్ లైబ్రరీలో 18 లక్షల పుస్తకాలు వున్నాయి.
- లేయోనర్డో డా వించీ రాసిన, ఇప్పటికి మిగిలి వున్న ఒకే ఒక ప్రతి 'కోడెక్స్ లేసేస్టార్' అనే పుస్తకాన్ని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ 1994 లో 30.8 మిలియన్ల డాలర్లకు కొనుగోలు చేసాడు.
- పదిహేడవ శతాబ్దంలో రాసిన ఒక నవల 13,095 పేజీలు సాగుతుంది. ఆ నవలలో 2,100,000 పదాలు వున్నాయి. మన దేశపు రచయిత కల్కి క ష్ణమూర్తి రాసిన 'పొన్నియిన్ సెల్వన్' అనే తమిళ చారిత్రాత్మక నవల 900,000 పదాలతో 2,400 పేజీలు సాగుతుంది.
- పదేళ్ళ క్రితం చేసిన ఒక అంచనా ప్రకారం, పుస్తకాలను ఎక్కువగా చదివే దేశాలలో మొదటి స్థానంలో మన దేశం వుంది. థాయిలాండ్, చైనా, ఫిలిప్పీన్స్, ఈజిప్ట్ తరువాత క్రమంలో వున్నాయి. అతి తక్కువ చదివే వాళ్ళు వున్న దేశాలు: యూకే, బ్రెజిల్, తైవాన్, జపాన్, ఇక చిట్టచివరి స్థానంలో వున్నది కొరియా.

పుస్తకం పలకరించాలి

పుస్తకం చదవడం అంటే మనతో మనమే మనసారా మాట్లాడుకోవడం. మనసు ద్వారాలు తెరిచి అనుభూతులను ఆస్వాదించడం. ప్రతి పుస్తకం లో ప్రతి పేజీ కనీసం ఒక కొత్త విషయాన్ని తెలియచేస్తుంది. సరైన మనసును వర్షమేఘమై కమ్ముకుంటుంది. అనుభూతుల జడిలో తడుపుతుంది. మళ్ళీ ఎప్పుడో జ్ఞాపకమై గుర్తుకొచ్చి తట్టి లేపుతుంది...మరో సారి చదవమని పురిగొల్పుతుంది. 'ఎవరో ఏదో ఎందుకో రాసి పుస్తకం వేస్తే దాన్ని మనమెందుకు చదవాలి?' అనే వారికి మనం సమాధానం చెప్పనవసరం లేదు. 'పుస్తకాలా...చదివే ఓపిక, తీరిక ఎక్కడుందీ' అంటూ సాగదీసే వారికి మన సానుభూతి చూపనవసరం లేదు. తెలిసిన వాళ్ళు ఎదురు పడితే, 'హలో, బావున్నారా?' అనే బదులు 'కొత్తగా ఏం పుస్తకం చదువుతున్నారు?' అని కుశలం అడిగే రోజు రావాలి. వేడుకలకి వెళ్లి ఆగిపోయే వాచీలు, విరిగి పోయే కప్పులు, చిప్పలు, వాడి పోయే పూల గుత్తులూ, ఖర్చై పోయే నగదులూ ఇచ్చే బదులు మంచి పుస్తకాలని బహుమతులుగా ఇచ్చే రోజు రావాలిబీ అవి అందుకునే వారూ రావాలి. పుస్తకాలని చదువుతూ మనం బతకాలి, కాబట్టి వాటిని బతికించుకోవాలి. పుస్తకాలని చదవాలి. చదివించాలి.



సాగదీసిన జంతు చర్మం నుండి తయారు చేసినది. నునుపుగా, ద్రుఢంగా వుండటం వలన అది రాయడానికి వీలుగా వుండేది. ఆ తరువాత పేజీలు వుండే పుస్తకాలు వచ్చాయి.

ద్రాక్ష ముద్ర..!

1440 ప్రాంతంలో జర్మనీలో గుటెన్బర్గ్ ద్రాక్ష పండ్లను వొత్తి, రసం తీసే ఒక యంత్రాన్ని అచ్చు యంత్రంగా మార్చాడు. లోహంతో చేసిన అక్షరాల అచ్చులను ఆ యంత్రంలో పెట్టి కాగితంపై అచ్చు వేసేవాడు. ఆ యంత్రం రోజుకి మూడు వందల కాపీలను ముద్రించ గలిగేది. మరో రెండు శతాబ్దాలకు యూరప్‌లో ప్రింటింగ్ ప్రెస్‌లు ప్రాచుర్యంలోకి వచ్చాయి. గుటెన్బర్గ్ ముద్రణ యంత్రం పందొమ్మిదవ శతాబ్దం వరకూ కొనసాగింది. ఫ్రెడరిక్ కొనిగ్ అనే మరో జర్మన్ వ్యక్తీ ఆవిరితో నడిచే ముద్రణ యంత్రాన్ని 1811లో రూపొందించాడు. ఈ యంత్రం గంటకు 1100 కాగితాలను ముద్రించగలిగేది. రిచర్డ్ హెూ అనే అమెరికన్ 1846లో గంటకు 20 వేల కాగితాలను ముద్రించే యంత్రాన్ని తయారు చేసాడు. ఇప్పుడు ప్రింటింగ్ టెక్నాలజీ అత్యంత అభివద్ధి చెంది అనూహ్య ఫలితాలను అద్భుతమైన వేగంతో ఇవ్వగలుగుతోంది.

బతుకు పాఠం వద్దా...

ఇప్పటి పుస్తక ధరలు పుస్తకప్రియులను కూడా దూరంగా వుంచుతున్నాయి. అయినా కొంతమంది అలవాటు మానలేక పుస్తకాలను కొంటున్నారు. పాఠ్యేతర పుస్తకాల జోలికి విద్యార్థులు పోవడం లేదు. ఆ మధ్య హ్యారీ పోటర్ పుస్తకాలు తప్ప పిల్లలను ఆకర్షించిన పుస్తకాలు చాలా తక్కువే. పిల్లలకి రంగుల కథల రూపంలో విజ్ఞానాన్నీ, చరిత్రనీ, నీతినీ ఇచ్చిన అమర చిత్ర కథ కామిక్‌లు, చందమామ, బాలమిత్రలు ఇప్పుడు లేవు. ఎనిడ్ బ్లయిటన్ వంటి చిన్న పిల్లల రచయితల పుస్తకాలూ, ఆర్థర్ హైలీ, ఇర్వింగ్ వాలెస్ వంటి వారి నవలలూ, తెలుగులో ఒకప్పుడు ఉన్నంత ధాటిగా రచనలు ఇప్పుడు లేవు. అవన్నీ ఇప్పుడు పాత పుస్తకాల షాపుల్లో దొరుకుతాయి. ప్రాంతీయ చరిత్రను తెలుసుకోవాలనుకునే వాళ్లెందరు? లియో టాల్స్టాయ్, చార్లెస్ డికెన్స్, మార్క్స్, ఓ హెన్రీ, టాగోర్, గోర్కీ, శ్రీశ్రీ, రాచకొండ, విశ్వనాథ, ముళ్ళపూడి, కొడవటిగంటి, దేవులపల్లి, తిలక్, నండూరి, జాషువా, సినారె...అద్భుతమైన తమ సజనా శక్తితో రచనలు చేసి ప్రపంచ ప్రజను తడిపిన వీళ్ళంతా పుస్తకాలు లేకపోతే ఎవరు? పుస్తకాలకు దూరంగా వుండే ఐటీ జాతీయులకు వీళ్ళంతా ఎవరో తెలిసే అవకాశం పుస్తకం చదివితేనేగా తెలిసేది.

భవిష్యత్తులో పుస్తకాలు ఎలా ఉండబోతున్నాయి, అసలు ఉంటాయా ఉండవా అన్న మీమాంస ఉంది. టేపులు పోయి సీడీలు, అవి పోయి డీవీడీలు, అవీ పోయి మైక్రోకార్డ్‌లు వచ్చాయి. రేడియో, కాసేట్ ప్లేయర్, ఫిలిం కెమెరా వంటివి పోయి అన్నీ వున్న సెల్‌ఫోన్లు వచ్చాయి. ఈ–బుక్‌లు వచ్చి ప్రింట్ పుస్తకాలను మట్టు పెడతాయని అనుకున్నారు. కానీ పుస్తకాలు ఇంకా వున్నాయి. ఇంకా చాలా కాలం పాటు ఉండాలన్న ఆశా వుంది, ఉంటాయన్న నమ్మకమూ వుంది. ✦



ఆన్‌లైన్‌లో పందెం పుల్ల

టూత్ బ్రష్షూ, పేస్టూ రెండూ ఒకే దానిలో కావాలా అయితే మా 'రా' బ్రష్షే వాడండంటూ చెక్ రిపబ్లిక్ చెందిన యొనీ అనే కంపెనీ యాడ్‌ల మీద యాడ్‌లతో ఊదరగొట్టింది. ఇంతకీ ఆ బ్రష్షే ఏమిటనుకుంటున్నారా....' పందెం పుల్ల. మిస్వాక్ చెట్టు పుల్లల్ని చివర్లను మెత్తగా బ్రష్‌గా చేసి అందమైన ప్యాకింగ్‌లో అందిస్తోంది. ఆన్‌లైన్‌లో ఒక్కోటి 5





డాలర్లకు (సుమారు 300 రూపాయలకు) అమ్మేస్తోంది. ఇది తాము ప్రపంచానికి అందించిన ఓ పెద్ద బహుమానంగాను చెప్పుకొచ్చేస్తుంది గానీ ఈ పుల్లల్ని తెల్లారున పరపర నమిలి పళ్లు తోముకోవడం 7 వేల ఏళ్ల నుంచే ఉందట. కాకపోతే ఈ కంపెనీ వాళ్లలా అందమైన మోడల్స్‌తో, బ్యాక్‌గ్రౌండ్స్‌తో యాడ్‌లు తయారుచేసి అమ్మేసుకునే అత్యాలోచన ఎవరికీ ఇప్పటి వరకు రాలేదు. ఆ విషయంలో మాత్రం వీరే ఫస్టు అని ఒప్పుకోవాల్సిందే. ఇదో విప్లవమంటూ గొప్పలు పోతోన్న ఆ కంపెనీ మీద చాలామంది నోరు పుక్కిలిస్తున్నారులెండి. వెర్రి వేయి విధాలు.

రోజుకు మూడు చెంచాలే

దక్షిణ కొరియా సినీ తార లీ టాయ్‌ఇమ్‌ను అక్కడ అందరూ తెగ తిడుతున్నారు. అభిమానులేమో బాగా సన్నబడిపోయిందని బెంగ పడుతూ.. పౌరులేమో అమ్మాయిల బుర్రల్ని పాడుచేస్తోందని ఆగ్రహిస్తూ. తాను అంతగా సన్నబడటానికి కారణం ప్రత్యేక డైట్ అని దాని ప్రకారం ఆరు నెలలుగా రోజుకు మూడు చెంచాలే అన్నం తింటున్నానని వెల్లడించింది. అంతకు ముందు లీ కాస్త బొద్దుగా ఆరోగ్యంగానే ఉండేది. కానీ కొన్ని రోజులుగా మరీ రోగమొచ్చిందానిలా కనిపించడం మొదలైంది. ఇదే విషయాన్ని ఓ టీవీ షోలో అడిగితే అసలు విషయం చెప్పింది. సాటి తారలైన పార్క్ హాన్ బ్యూల్, లీ చై యంగ్‌తో కలసి ఆ మధ్య ఓ ఫొటోషూట్‌లో పాల్గొంది. అప్పుడు మిగతా వారికన్నా తాను కాస్త లావుగా ఉన్నానని బెంగపడిందట. బాగా అప్సెట్ అయిపోయి ఏడ్చింది కూడానట. ఎలాగైనా లావు తగ్గాలని నిర్ణయించేసుకుని ఇలా చేసింది. ఉండటానికా... ఊడటానికా...! అని స్నేహితులు గగ్గోలు పెట్టేసరికి మూడు నుంచి ఆరు చెంచాలకు ఈ మధ్యే అన్నం డోస్ పెంచింది. అయినా కళేబరంలానే కనిపిస్తోంది. ఇదే విషయంపై అభిమానులు తెగ బాధపడిపోతున్నారు. ఇదేమన్నా మానసిక సమస్యేమో అని టెన్షన్ పడుతున్నారు. ఎందుకంటే ఆమెను తెరపై చూడటం అరుదై పోతోంది. బుద్ధి సగం తెచ్చుకుని తనలా ఎవరూ ఇలా చేయొద్దని పిలుపునిచ్చింది. మిగతా సగం బుద్ధి తెచ్చుకుని ఇదివరకటిలా బొద్దుగుమ్మ కమ్మని అంటున్నారు. లేకుంటే మూడు చెంచాలంత సన్నబడి పోయినా ఆశ్చర్యం లేదు.

వింత లోకం

శునకాలకు హిమక్రీములు

ఐస్‌క్రీమ్‌లు కుక్కలకు హానికరం. అవి లాక్టోజ్ ఇంటొలెరెంట్. అంటే లాక్టోజ్‌తో కూడిన తీపి పదార్థాలు వాటికి పడవు. అలాగే ఐస్‌క్రీముల్లో ఎక్కువగా వేసే చాక్లెట్ వాటికి ప్రమాదమే. దానిలోని థియోబ్రోమిన్ అనే ఆల్కలాయిడ్ మోతాదు మించితే చంపేస్తుంది కూడా. కానీ ఎండలు మండిపోతున్నాయే. ఏం చేయాలి అని మెక్సికోలోని డాన్ పాలెట్టో యజమాని మారిషియో మోంటోయా తెగ ఆలోచించారు. పశువైద్యులను సంప్రదించి వాటి కోసమే ప్రత్యేకంగా తయారుచేయాలనుకుంటోన్న ఐస్‌క్రీమ్‌ల్లోకి ఏయే పదార్థాలు వాడాలి.. వాడకూడదు వంటి విషయాల్ని చర్చించారు. చివరకు లాక్టోబాసిల్లీ, ప్రోబయోటిక్ ఏజెంట్లను అదనంగా కలిపి 'హెలా డాగ్' అనే ప్రత్యేక హిమక్రిములను మార్కెట్లోకి తెచ్చారు. లాక్టోజ్ లేని పెరుగుని తేనెతో కలిపి వివిధ పళ్ల ఫ్లేవర్లతో అందిస్తున్నారు. ఎండాకాలంలో వీధి కుక్కలకు గ్లాసెడు నీళ్లు పోయని వాళ్లూ కనిపిస్తారు ఇలా వాటి కోసమే బుర్రను తెగ అరగదీసేసుకుని మరీ లగ్జరీ ఫుడ్డును కొసరి కొసరి తినిపించే వాళ్లూ ఉంటారు. వ్యాపార సూత్రమంతే.. సుమా.



బిలియర్డ్స్ ప్రిన్స్

ది గోల్డెన్ బాయ్, ప్రిన్స్ ఆఫ్ ఇండియా అని ఆటల్లోను పిలవడం పంకజ్ అద్వానీతో మొదలైందేమో. స్నూకర్, బిలియర్డ్స్‌లో భారత్‌ను నెం.1 అనిపించిన ఘనత అతడిది. చిన్ననాటే అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటిన పంకజ్ ఆ క్రీడలో వికసించిన తీరే ఈ వారం విజేత కథ.

విజేత



పంకజ్ అద్వానీ మహారాష్ట్రలోని పూణెలో జూలై 24న 1985లో జన్మించాడు. ఆ తర్వాత వారి కుటుంబం కువైట్‌కు వలస వెళ్లింది. అక్కడ ఐదేళ్ల పాటు ఉన్నాక ఇరాకీ యుద్ధంతో తిరిగి బెంగళూరుకు వచ్చారు. పంకజ్ తండ్రి అర్జన్ ఇక్కడకొచ్చిన ఏడాదికే మరణించడంతో కోలుకోలేని దెబ్బతగిలింది కుటుంబానికి. అప్పటి నుంచే అన్నయ్య శ్రీతో బంధం మరింత బలపడింది పంకజ్‌కు. ఇద్దరూ ఫ్రాంక్ ఆంథోని పబ్లిక్ స్కూల్‌లో చదివారు. పదేళ్లపుడు ఇంటి దగ్గరలోని స్నూకర్ పార్లర్‌కు అన్నతో కలసి వెళ్లేవాడు. తమ్ముడు బిలియర్డ్స్ బాగా ఆడటం గమనించిన శ్రీ తల్లిని ఒప్పించి పంకజ్ కెరీర్ ఆ దిశగా మరలేలా చూశాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో తనకు ఆట నేర్పిన అన్ననే మించి ఫైనల్స్ గెలిచాడు. పాఠశాల స్థాయిలోనే అంతర్జాతీయ టోర్నీలకు వెళ్లడం మొదలెట్టాడు పంకజ్. భగవాన్ వీర్ జైన్ కళాశాలలో బిజినెస్ కమ్యూనికేషన్స్ అభ్యసిం చాడు. మాజీ జాతీయ స్నూకర్ ఛాంపియన్ అరవింద్ సావర్ నుంచి శిక్షణ పొందాడు. అటు చదువులోను ఇటు ఆటలోను నెం.1 అనిపించుకున్నాడు.



చాంప్‌నవుతా..

పంకజ్‌కు ఎనిమిదేళ్లుండగా పెద్దయ్యాక నీవేమవుతావని అడిగితే వ్యాపారవేత్తనవుతా లేదా ప్రపంచ చాంపియన్‌నవుతానని చెప్పేవాడట. అలా నిజంగానే అద్భుతమైన ప్రతిభతో బిలియర్డ్స్ క్రీడలో ప్రపంచ దిగ్గజంగా నిలిచిపోయాడు. అన్నయ్య ఇచ్చిన స్ఫూర్తితో 12 ఏళ్లకే ప్రొఫెషనల్ ఆటగాడిగా పేరుగాంచాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్నాడు. 2000 సంవత్సరంలో మొదటి ఇండియన్ జూనియర్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను సాధించాడు. 2001, 2003ల్లోను ఈ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. అతి చిన్న వయస్కుడిగా నేషనల్ స్నూకర్ ఛాంపియన్ సాధించిన ఘనత వహించాడు. 18 ఏళ్లకే తొలి పురుషుల ప్రపంచ స్నూకర్, బిలియర్డ్స్ చాంపియన్‌షిప్‌లను కైవసం చేసుకుని రికార్డు సృష్టించాడు. 2002 బెంగళూరులో జరిగిన ఆసియా బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ సాధించడం ద్వారా అంతర్జాతీయ పోటీకి శ్రీకారం చుట్టారు. 2002లో కొరియాలో జరిగిన ఆసియా గేమ్స్‌లో పాల్గొని సత్తా చాటాడు. 2003లో ప్రపంచ స్నూకర్ ఛాంప్ సాధించాడు. 2005 లో ఐబి ఎస్‌ఎఫ్ వరల్డ్ బిలియర్డ్స్ ఛాంపియన్ షిప్ 2005లో క్వార, మాల్టా వద్ద టైమ్, పాయింట్ల ఫార్మాట్లలో రెండు గెలిచి గ్రాండ్ డబుల్ సాధించిన మొట్ట మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఒకే సీజన్‌లో మొత్తం ఐదు అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ బిలియర్డ్స్ టోర్నీల్లో గెలిచిన ఏకైక వ్యక్తి పంకజ్.

16 సార్లు...

చిన్న వయస్సులోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బిలియర్డ్స్, స్నూకర్‌లో అందె వేసిన చేయిగా నిలిచాడు. ఇతన్ని ది ప్రిన్స్ ఆఫ్ ఇండియా, ది గోల్డెన్ బాయ్‌గా నిక్‌నేమ్ ఉంది. టోర్నమెంట్ విజయాలు... మొత్తం 16 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లను సాధించాడు. ఇందులో బిలియర్డ్స్‌లో 12.. స్నూకర్‌లో 4 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఆసియన్ గేమ్స్ 2006 దోహా సింగిల్స్ స్వర్ణం, 2010 గాంగ్జు సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. 18 ఏళ్ల ప్రాయంలోనే మొదటి ప్రపంచ టైటిల్ గెల్చుకున్న అతి పిన్న భారతీయుడిగా అవతరిం చాడు. ఒక దశాబ్దం తర్వాత 28 ఏళ్ల వయస్సులో శార్మ్ ఎల్-షేక్ ఈజిప్టులో ఐబిఎస్‌ఎఫ్ వరల్డ్ 6- రెడ్ ప్రపంచ స్నూకర్ ఛాంపియన్ నిలిచాడు, అతను అమెచ్యూర్ వరల్డ్ టైటిల్స్‌లో ఒకటి (తొలిసారి చిన్న ఫార్మాట్‌లో) గెలుచుకున్నాడు. ఒక కొత్త ఆటగాడిగా పంకజ్ ర్యాంకింగ్ ఈవెంట్స్‌లో ప్రధాన వేదికకు చేరుకోవడానికి నాలుగు మ్యాచ్‌లు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్వాలిఫైయింగ్‌లో ఉన్నప్పుడే కేవలం తన నాలుగో ప్రయత్నంలో ర్యాంకింగ్‌కు చేరుకున్నాడు. క్రెగ్ స్టీడ్మాన్ 6-1, ఆరు సార్లు ప్రపంచ ఛాంపియన్ స్టీవ్ డేవిస్ (డౌన్ 1-4 తర్వాత) 6-5, అలాన్ మెక్మానస్ 6-3, మైఖేల్ హూల్ట్ 6-4 ర్యాంకింగ్స్ చేరుకోవడానికి చాలా కష్టపడగా తేలికగా ర్యాంకింగ్స్‌లో దూసుకుపోయిన ఆటగాడిగా పంకజ్ నిలిచాడు. 2004లో అర్జున అవార్డు, 2006లో రాజీవ్ ఖేల్‌రత్న, 2009లో పద్మ శ్రీ అవార్డులతో పాటు జాతీయ, రాష్ట్ర సాక్షయి అవార్డులతో సత్కరించారు.

– ఈశ్వర్ నెట్టెం

ఒక భగ్నప్రేమికుడి హృదయానికి దేవదాసుగా రూపం అద్ది... పసివయసులోని ప్రేమకు ప్రతిరూపంగా పార్వతిని సృష్టించి తరతరాలుగా కొనసాగుతున్న పేద, ధనిక వర్గాల మధ్య తారతమ్యాలని...సంఘర్షణల్ని, అందంగా, అర్థవంతంగా చిత్రీకరించి... స్వాభిమానానికి, అహంకారానికి మధ్య ఇద్దరు ప్రేమికులు, ఎలా మాడి మసైపోయి...మట్టిలో కలిసిపోతారో చూపించిన కథ ... 'దేవదాసు'. ఆ కథను అంతే హృద్యంగా తెరకెక్కించి చలనచిత్ర చరిత్రకు అంకితమిచ్చారు. 'దేవదాసు' పేరు వినగానే భగ్న హృదయం బాధ మనసును మెలితిప్పుతుంది. 'దేవదాసు' చిత్రాన్ని చూస్తే కళ్ల ముందే ఓ శోకదృశ్యం మెదులుతుంది.

ఓ దేవదా

డి.ఎల్.కె. నారాయణ మొండివాడు. కోపిష్టి...తను అనుకున్నది జరిగిపోవాల్సిందే. 'దేవదాసు'కథ అతణ్ని కదిలించింది. వినోదా బ్యానరు మీద సినిమా చెయ్యాలని నిర్ణయానికైతే వచ్చేశాడు. ఫ్రెండ్స్ నలుగుర్ని జత చేసుకొని సినిమా మొదలు పెట్టాలనుకున్నాడు. అందులో అప్పటి ప్రముఖ సంగీత దర్శకుడు సి.ఆర్.సుబ్బురామన్ ఒకరు. దేవదాసు బెంగాలీ రచన. అప్పటికి బెంగాలీ భాషతో పరిచయమున్న వ్యక్తి చక్రపాణి గారే. ఆయన తెనుగుసేత అందించారు. కథ యధాతథంగా తీస్తే! ఒక తాగుబోతు కథగా భావించి ఎవరు చూస్తారు? ఇదీ సందేహం. కవి గారు సముద్రాల వారిని పిలిపించి కథ వినిపించారు. కథ సాంతం విన్న సముద్రాల 'కథలో ఎక్కడో ఏదో కొడుతుందోయ్... చిత్రిక పడితే దీని అసలు రూపం బయటికి వస్తుంది. ఆ పని చేద్దామంటూ కథ మీద దృష్టిపెట్టారు. వేదాంతం రాఘవయ్య అప్పటికే పేరుమోసిన నృత్య దర్శకుడు. దర్శకత్వం చెయ్యాలన్న అభిలాష వుంది. అభినయం రాబట్టుకునే విషయంలో మంచి పట్టు వుంది. అయితే తను కూడా డి.యల్. లాగే మొండివాడు. ఇద్దరు మొండివాళ్లు ఒకటయ్యారు. డి.యల్. శ్రీమతి అక్కినేని వీరాభిమాని. బిడ్డలా చూసుకునేవారు. ఎప్పటికైనా పెద్ద నటుడిగా పేరు తెచ్చుకుంటాడన్న భావన ఆమెది! ఇంకేం హీరో అక్కినేని, రచన సముద్రాల, సంగీతం సి.ఆర్. సుబ్బురామన్ ప్రొడక్షనూ నిర్మాణ వ్యవహారాలు చూసుకోవడం డి.యల్.కి కొట్టిన పిండి. ఇక హీరోయిన్ ఎవరు? అన్న ప్రశ్న వచ్చింది. 'హీరోయిన్ గురించి అంతగా ఆలోచించడం ఎందుకు? మన జానకి లేదూ? అంటూ డి.యల్. నారాయణ భరోసా ఇచ్చాడు. కథా చర్చలు ఘాటుఘాటుగా సాగుతున్నాయి. చర్చలు జరుగుతున్నప్పుడే జమిందారు పాత్రకి యస్వీ రంగారావు, పార్వతి తండ్రి పాత్రకు దొరస్వామి, దుర్గాపురం జమిందారుగా సి.యస్.ఆర్.ఆంజనేయులు, భగవాన్ పాత్రలో పేకేటి



శివరామ్‌లను ఖరారు చేసుకున్నారు. కథ బాగా వస్తోంది. కథ అక్కినేనికి వినిపిస్తానన్నారు కవిగారు. అందుకు అక్కినేని సున్నితంగా తిరస్కరిస్తూ 'నా గురించి మీరంతా కష్టపడి సినిమా తీస్తుంటే! చదువూసంధ్యా లేనోడ్ని ఆ సినిమా మీద నా అభిప్రాయం చెప్పడం దేనికి?' అన్నారు. అవసరమైన డబ్బులు సమకూరుతున్నాయి. పాటలు బాగా వస్తున్నాయి.

నాలుగు రోజుల్లో షూటింగుంది. జానకి ఇంటికి వెళ్ళి స్క్రిప్టూ, డేట్సూ ఇచ్చాడు డి.యల్. అవాక్కయ్యింది జానకి. నాలుగు రోజుల్లో షూటింగు పెట్టుకొని ఇప్పుడు చెబుతావా? నేను చెయ్యను! అంది జానకి కాకతాళీయంగా. 'అయితే సరే! నేనొస్తాను! అంటూ బయటికి వచ్చి వెంటనే పార్వతి పాత్రకి ఎవరైతే బావుంటుంది? అన్న అన్వేషణలో పడ్డారు. 'ఎవరైనా పరవాలేదు. అనుకున్న సమయానికి సినిమా మొదలవ్వాలి!' డి.యల్ మొండితనం... ఆ నోటా ఈ నోటా... పేకేటి నోటా సావిత్రి పేరొచ్చింది. వేదాంతం పెదవి విరిచేశాడు. ఛాయ తక్కువ అంత బాగోదు. పోనీ చదువుకోలేదు. పాత్రని ఎలా అర్థం చేసుకుంటుంది? ఒక పక్క అక్కినేని తెలివైన నటుడు! తనతో సరిసమానంగా చేయడమంటే మాటలా? అనుమానం వ్యక్తం చేశాడు. డి.యల్ గారి మనసులో ఎప్పుడో సావిత్రి కన్‌ఫర్మ్ అయిపోయింది. సావిత్రి కూడా అక్కినేని వంటి పెద్ద నటునితో కథానాయికగా నటిస్తున్నానని తెలిసి సంతోషపడింది. దేవదాసు చిత్రం షూటింగు మొదలయ్యింది.

దేవదాసు నిర్మాణం ఎలా జరిగింది?

చిన్నవయసులో దేవదాసుగా మాస్టర్ సుధాకర్... పార్వతిగా బేబీ అనూరాధ.. వాహినీ స్టూడియోస్‌లో సెట్టింగ్... ఇద్దరూ పోటీపడి నటించేస్తున్నారు. అసలు వారికి చెప్పవలసిన అవసరం రాలేదు. ప్రారంభం చాలా తృప్తిగా అనిపించింది. వేదాంతం వారు డాన్సు చెయ్యడం మొదలు పెట్టారు. సావిత్రి అక్కినేని వర్క్ మొదలయ్యింది. అక్కినేని అలవాటుగా ఫ్రేములోకి ఎంతవరకూ వస్తాను? ఎలా కనిపిస్తున్నాను...ఇలా ప్రతి షాటూ జాగ్రత్తపడుతూ చేసేవారు. సావిత్రి మాత్రం లైటింగు సెన్సూ.. మైకు సెన్సూ.. కెమెరా సెన్సూ... ఏమీ లేకుండా పార్వతి పాత్ర ఎలా ప్రవర్తిస్తుందో అలా ప్రవర్తిస్తూ పోయింది. అది చూసిన వేదాంతం వారి మనసు గాల్లో తేలిపోయింది. సెట్‌లో ఒకటి రెండు కరెక్షన్లు సహాయదర్శకులు చేయబోతే! 'ఆమెనలా వదిలెయ్యండి! డిస్టర్బ్ చెయ్యకండి!' అంటూ మందలించేవారు. దీంతో సావిత్రికి ధైర్యం వచ్చేసింది. తొలి రోజుల్లో అక్కినేనితో... 'సార్! నేనెలా చేస్తున్నాను?' అమాయకంగా అడిగింది. అందుకాయన సిన్సియర్‌గా...'నాకంటే నువ్వే బాగా చేస్తున్నావ్! నీకు మంచి పేరొస్తుంది చూడు!' అంటూ భరోసా ఇచ్చాడు. దాంతో సావిత్రి విజృంభించేసింది.

'దేవదాసు' టీమ్ వర్క్‌గా ఎలా సాగింది?

దేవదాసు చిత్రం షూటింగు మొదలైనప్పటి నుంచీ ప్రతి రోజూ టీమ్ మొత్తం ఎంజాయ్ చేసేది. అనుకున్నదానికంటే బాగా

వస్తోంది రోజు రోజుకీ... ఏదో
రంగారావు, ఆర్.నాగేశ్వరరావు,
పోతున్నాయి. షూటింగు శరవే
సముద్రాలవారు, డి.యల్‌తో '
సెలవియ్యండి. సినిమా షూటిం
ఒకర్ని మించి ఒకరు పోటీపడి
పదును పెంచాలి. అర్థవంతంగ
ప్రాధేయపడ్డారు. డి.యల్ వినే
వుండండి. అవసరమైతే కాటేజీ
నటీనటులు మంచి ఫైర్‌లో వు
షూటింగు కొనసాగుతోంది.

ఇంతలో అక్కినేనికో సందే
మూడ్‌లో షూట్ జరిగింది. ఇప్ప
ఎంటరవుతున్నాం. షూటింగు
బావుంటుందని తన మనసులో
మరీ మంచిది. ఏ డిస్టర్బెన్సు లే
అంటూ రాత్రిళ్లు షూటింగు మొ

దేవదాసు

అక్కినేని ప్లాన్ ఏమిటంటే.. సు
ముంచుకురావాలి. ఆ నిద్రని ఆ
ఆపుచెయ్యడంతో కళ్ల కింద చా
జరుగుతుంది. అచ్చు తాగుబోత
మొదటి రోజు షూటింగులో అక

..!

ంటర్‌మెంట్ కనిపిస్తుంది. యస్వీ
ంగారస్వామి వారి పాత్రలు చెలరేగి
ంతో సాగుతోంది మధ్యలో
య్యా! నాకో నాలుగు రోజులు
ు చూస్తుంటే మతిపోతోంది.
ంటిస్తున్నారు. సంభాషణల్లో
వుంచాలి'. అంటూ
రకం కాదు. మీరు సెట్‌లోనే
విశ్రాంతి తీసుకోండి.
న్నారు. వారిని డిస్టర్బ్ చెయ్యొద్దు!

ం వచ్చింది. ఇంతవరకూ హ్యాపీ
డు తాగుబోతు పాత్రలోకి
ంత్రిళ్లు పెట్టుకుంటే
మాటచెప్పాడు వెంటనే. 'అది
ండా షూటింగు చేసుకోవచ్చు'
లు పెట్టారు.
చూసి...
గా భోంచెయ్యాలి. నిద్ర
కోవాలి. బలవంతంగా నిద్రని
ు... కళ్లు తేలిపోవడం
లా కనిపిస్తాడు. అదే జరిగింది.
నేనిని చూసి సావిత్రి బోరున

ఏడ్చేసింది. అక్కినేని మందలిస్తూ 'అమ్మాయ్! ఇది నటన! మనం నటించాలి గాని జీవించకూడదు' అంటూ ఛలోక్తి విసిరాడు. రాత్రిపూట షూటింగు సమయంలో ఇదో వినోదం. ఇదో సందడి. పైగా పేకేటి శివరామ్ వుండనే వున్నాడు. అతను జర్నలిస్టు. రచయిత. మంచి పి.ఆర్.ఓ. ప్రొడ్యూసర్లకి నమ్మకస్తుడు నటీనటులకి కావాల్సిన సదుపాయాలు దగ్గరుండి చూసుకునే వాడు. దేవదాసు సినిమాలో నటించినప్పుడు నిజంగా ఏడ్చేసింది. ముఖ్యంగా క్లైమాక్సు సన్నివేశంలో మిగతా లోకాన్ని మరిచిపోయి నటించింది.

దేవదాసులో ఏముంది?

దేవదాసులో మత్తుంది. జమిందారు కొడుకు దేవదా, ఒక పేదవాని కూతురు పార్వతి చిన్నతనం నుండీ కలసిమెలసి వుంటారు. అది ప్రేమని తెలియని రోజుల్లో ఒకరి మీద ఒకరు అధికారం చెలాయించుకుంటారు. కొట్టుకుంటారు. తిట్టుకుంటారు. ఇది జమిందారుకు తెలిసి పైచదువు కోసం బస్తీ పంపిస్తాడు. అయినా వారి ప్రేమనురాగాలు కొనసాగుతూనే వుంటాయి. అది తెలిసి జమిందారు దేవదాసుని మందలిస్తాడు. పార్వతి తండ్రిని తిట్టిపోస్తాడు. స్వాభిమానం గల అతను మరో జమిందారుతో రెండోపెళ్లి జరిపిస్తాడు. అది భరించలేని 'దేవదా' తాగుబోతుగా మారతాడు. అతనికి భగవాన్ తోడవుతాడు. వేశ్య వాకిలికి తీసుకెళతాడు. దేవదాసు శుష్కించి పోతాడు. ఇది తెలిసిన పార్వతి తన దగ్గరకు రమ్మని కోరుతుంది. చనిపోయేలోగా తప్పక వస్తానని మాట ఇస్తాడు. ఇదీ కథ! దేవదాసు, పార్వతి పాత్రలకు అక్కినేని, సావిత్రిలు ప్రాణప్రతిష్టచేశారు. మిగతా నటీనటులందరూ పాత్ర దెబ్బ తినకుండా నటించారు. దేవదాసుగా అక్కినేని చరిత్రలో నిలిచిపోతాడు. అంత గొప్పగా నటించాడు!. ఇందులో చంద్రముఖి పాత్ర కూడా చిన్నదేం కాదు!.

సంగీతసాహిత్యం పూర్ణాయిష్షు

సముద్రాల వారి మాటలు పాటలు పూర్ణాయిష్షుని సంతరించుకున్నాయి సి.ఆర్. సుబ్బురామన్ వల్ల. సినిమా రిలీజ్‌కి ముందుగానే సుబ్బురామన్ కాలం చేశాడు. ఆ బాధ్యత సహాయకులు ఎం.ఎస్.విశ్వనాధన్, రామయ్యల మీద పడింది. 'జగమే మాయ....', 'కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్...', 'చెలియాలేదు... చెలిమి లేదు..', 'తానే మారెనా...' లాంటి కొన్ని పాటలు వీరు చేశారని వినికిడి. రీ-రికార్డింగ్ మాత్రం మొత్తం చేశారు. పాటల విషయంలో సముద్రాలవారి వత్తిడి కారణంగా మల్లాది రామకృష్ణ శాస్త్రి సహకారం తీసుకున్నారంటారు. నిజానికి సముద్రాల వారే రాశారు. అయితే మాటల్లోని కొన్ని టిప్స్ మల్లాదివారు ఇచ్చారంటారు. ఆ మాటలు మనకు కొట్టొచ్చేలా తెలుస్తాయి. దేవదాసు సినిమా మాటలకు, పాటలకు పెట్టిందిపేరు. ఇప్పటికీ ఆ పాటలు మార్మోగుతూనేవున్నాయి.

కన్నీటి వర్షం.. కనకవర్షం...

సినిమా పూర్తయ్యింది. ఏముందీ సినిమాలో తాగడం...వాగడం తప్ప అన్నవాళ్లున్నారు. ఆ రోజుల్లో కూడా సినిమాలో ప్రొడక్షన్ వాల్యూస్ ఏమున్నాయి. సినిమాని చుట్టేశారు అన్నవాళ్లు ఇంకొందరున్నారు. ఈ దెబ్బతో డి.యల్ పొగరు విరిగిపోతుందని జోస్యం చెప్పిన వాళ్లున్నారు. ఇలా ఎవరికి తోచింది వాళ్లు అన్నారు. సముద్రాల వారు మాత్రం 'ఈ సినిమా చేసి ముగ్గురు వ్యక్తులం చరిత్రలో నిలిచిపోతాం..
మొదటిది అక్కినేని -సావిత్రి
రెండవది సుబ్బురామన్-ఘంటసాల మాస్టారు
మూడవది నేను...నా పైత్యం!' అంటూ చమత్కరించారు.
సినిమా రిలీజయ్యింది. ప్రేక్షకుల మనసుల్ని కదిలించేసింది. కన్నీళ్ల వర్షంతో భావోద్వేగాలు వెల్లువెత్తాయి. కాసులవర్షమూ కురిపించింది. తిరనాళ్లకు వచ్చినట్టు జనం తరలి వచ్చారు. అక్కినేనికి అఖండ కీర్తి ప్రతిష్టలు దక్కాయి. దేవదాసు, సావిత్రిని ఎన్ని భాషల్లో ఎంతమంది చేసినా అక్కినేనే నెంబర్ వన్! సావిత్రికి సాటిలేరు... అనే విషయాన్ని పరభాషా నటులూ ఒప్పుకున్నారు. ఒక సభలో ఆత్రేయ మాట్లాడుతూ 'అక్కినేని 'దేవదాసు'గా నటించబట్టే... ఇంతమంది దేవదాసులమయ్యాం... అదే మరొకరు నటిస్తే! విరక్తి కలిగి విరమించుకునేవారిమేమో!' అన్నారు చమత్కరిస్తూ...! భగ్నప్రేమికులకు పోస్టర్ దేవదాస్.

- ఇమంది రామారావు

9010133844

'మరణమూ...మధుకరమ్...!'

భ్రమలనెరుగని మధుకరమై
నవ్వే పూలను దోసిట పడితే
సప్తవర్ణ 'సిత్రమై'....
తనువంతా పులుముకుంది
కసాయితనపు క్రతువు
నా దేహాన్ని దావానలమై అలముకొంది
బండలు బారిన
మనువాదపు కొండచరియలు
నా దేహాన్ని బ్రద్దలు చేస్తుంటె...
నీ అందియ సవ్వడే నా ఎదపై దోగాడి
జ్ఞాపకాల లేపనమద్దింది
ప్రేమించుటలో...
కామించడమెరుగని 'కర్మ'చారిని
పరువు రంపపు కోతలో
రాచపుండుగా మారిన'మర్మ'యోగిని
విద్వేషాగ్నుల జ్వలనంలో
నా దళితం...
చరిత్ర పుటల్ని పునరావృతం చేస్తూ
దేహతంత్రులని మీటుతూ...
దేశ సరిహద్దులనొదలిన న్యాయం పై ధర్మయుద్ధాన్ని ప్రకటిస్తూ...!

- ఇల్ల ప్రసన్నలక్ష్మి
9494165632

కవిత్వమ్

తెల్ల రెక్కల పక్షి!

నా ఏకాంత ద్వీప వాసంలో
నేనొక్కడ్నే ఒంటరినై
దిగులు పొట్లం విప్పుకుంటున్నపుడు
నేనున్నానంటూ వచ్చి నా భుజమ్మీద వాలే
నా కలల సీతాకోక చిలుక తను
మనసులో తీవ్ర వాయుగుండం లేసి
పోటెత్తిన అశాంతి అలల తాకిడికి
తలకిందులవుతున్న ఈ పడవను
ప్రశాంత తీరాన్ని చేర్చే
ఒక సముద్రపు చేయి తను
ఇంకా ఆదిమ గుహల్లో
చీకటి చిత్రాలు గీసుకుంటున్న
నా మానవ ప్రపంచానికి
సరికొత్త జీవన చిత్రాలు
గీయటమెలాగో బోధించే జ్ఞాన నేత్రం తను
ఎండి మోడు వారిన
భావ రహిత మణ క్షేత్రాల మీద
పూల పదాలతో వాక్యాల లతలతో
అల్లుకుపోయి
బతుకుల్ని పరిమళభరితం చేసే
ఒక వసంతం తను
పిట్ట కూడా ఎగరలేని
స్వయం ప్రకటిత కర్ఫ్యూ నీడలో
స్వేచ్ఛాకాశపు తలుపులు తెరిచి
పిట్టల సమూహానికి ధైర్యపు రెక్కలు తొడిగే
ఒక పోరాట చైతన్యం తను
నాలాగే మరెందరివో దుఃఖ సమయాల్ని
దుఃఖిత ప్రపంచాల్ని చెమట చుక్కల సారాన్ని
పేదింటి బతుకుల మూలాల్ని
జీవితం కళ్ల చుట్టూ అల్లుకున్న
కన్నీటి వలయాల్ని ప్రేమగా తుడిచేసే ఒక
చల్లని చూపుడు వేలు తను
మొత్తంగా ఒక నిరాశావాదం
ఊబిలా తెరుచుకుంటున్నప్పుడు
ఒక సందిగ్ధ సమయం
ఆకులు రాలిన చెట్టుకు వేలాడుతున్న
ఒక తాడులా స్ఫురించినపుడు
ఒకానొక దగాపడిన ప్రపంచం
నిలువెత్తు కన్నీటి చినుకై కురుస్తున్నపుడు
నా ఒంటరితనమ్మీద వాలి
వేన వేల తన పేజీల రెక్కలు విప్పి
తన వీపు మీద ఎక్కమని చెప్పి
నాకు తెలియని మరో ప్రపంచంలో
నన్నో రారాజులా ఊరేగించే
తెల్ల రెక్కల పక్షి తను!

- నిరంతర
9133832246

తెలుసా

జీన్ జియో...

➲ ఇంగ్లండ్ వాసుల సాంప్రదాయ నృత్యం హార్న్ డ్యాన్స్ మధ్య యుగం నాటినుంచి ప్రాచుర్యం పొందిందనే ఆధారాలున్నాయి.. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ఈ డ్యాన్స్‌ని ఇంగ్లండ్‌లోని ఎబట్స్ బ్రోమ్లి గ్రామ వాసులు ప్రతి సంవత్సరం డ్యాన్స్‌డే రోజున ఒక సాంప్రదాయ నృత్యంగా నిర్వహిస్తారు.

- ➲ ప్రముఖ ఫ్రెంచ్ నర్తకి బ్యాలే డ్యాన్స్ మాస్టర్ జీన్ జియోర్జస్ నొవెర్రె పుట్టిన రోజు ఏప్రిల్ 29ని డ్యాన్స్ డేగా జరుపుకుంటున్నారు.
- ➲ ఈ సంవత్సం జరుగనున్న 17వ అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలని న్యూజిల్యాండ్ రాజధాని వెల్లింగ్‌టన్‌లో నిర్వహించనున్నారు.
- ➲ ఫాక్స్‌ట్రాట్ నృత్యం 1914లో హ్యారీ ఫాక్స్ ద్వారా కనుగొనబడింది.
- ➲ పశ్చిమ రొమేనియాలో 2008 నుంచి ట్రాఫిక్ పోలీసులకి బ్యాలెట్ డ్యాన్స్‌లో శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు.
- ➲ 300-400 సంవత్సరాల క్రితం బ్రెజిల్‌కి తరలించబడిన ఆఫ్రికన్ బానిసల్లో మార్షల్ ఆర్ట్ నిషేధించబడింది. తర్వాత నృత్యం, పోరాట మిశ్రమంగా వుండే 'కొపాయిరా' వారి ద్వారా అభివృద్ధి చెందింది.

- ➲ రాజస్థాని సాంప్రదాయ జానపద నృత్యం ఘూమర్ బిల్ తెగ ద్వారా వెలుగులోకి వచ్చింది. ప్రత్యేకమైన ఆహార్య, దుస్తుల్లో మహిళలు పురుషులు కలిసి చేసే ఈ నృత్యం భారత్‌తోపాటు దక్షిణ ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో పేరుగడించింది.
- ➲ స్లొవేక్ సాంప్రదాయ నృత్యం టాన్‌కుజ్
- ➲ టన్‌కుజ్‌ని ప్రతి ఏటా సెర్బియాలో నిర్వహిస్తారు.
- ➲ స్వీడన్ బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా అలా నాలుగు స్టెప్పులేసినా శిక్షతప్పదు.
- ➲ అంతర్జాతీయ నాట్య మండలి ద్వారా 1982లో అంతర్జాతీయ నాట్య దినోత్సవాన్ని యునెస్కో సౌజన్యంతో నిర్వహించింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ నాట్య దినోత్సవ (ఇంటర్నేషనల్ డ్యాన్స్‌డే) వేడుకలు నిర్వహిస్తున్నారు.



- ➲ లయన్ డ్యాన్స్ జపాన్, తైవాన్, కొరియా దేశాలతోపాటు చైనాలో అత్యంత ప్రజాదరణ పొందిన ఒక సాంప్రదాయ నృత్యం.
- ➲ బరోకు, ఫ్రెంచ్ విప్లవం, మొదటి ప్రపంచ యుద్ధం, ఎలిజిబెత్ కాలంలో అనేక నూతన నృత్య రీతులు పుట్టికొచ్చినా రినైజాన్స్ కాలం నాటికి యూరప్ నృత్య రీతుల్లో కొత్త ఒరవడి మొదలైంది.
- ➲ భారత్‌లో నృత్యానికి సంబంధించి తొమ్మిది వేల సంవత్సరాల నాటి గుహా చిత్రాల పురావస్తు సాక్ష్యాలు లభించాయి.
- ➲ కర్నాటక సాంప్రదాయ నృత్యాల్లో పేరొందిన నృత్యం డొల్లు కునిత. కుబుర సంఘానికి చెందిన ఈ నృత్యాన్ని తర్వాతి కాలంలో దీవరు, ఉప్పరారు, నాయకారు జాతులు ఆచరించేవారు.

క థ

కొత్త పొద్దు



- డాక్టర్ మౌని
9397048771

తెలతెలవారుతూ ఉంది. సాకే పొండయ్య, మంగలోళ్ల రాధయ్య ఇంటి ముందు నిలబడి కేకేశాడు. 'వెంకటేశు! మంగలిపొది పట్టుకుని పెద్దయ్యగారింటికి తొందరగా వచ్చేసెయ్యి. అయ్యగారు క్షవరం చేసుకోవాలంటా. నీ పని అయిపోతే పెద్దయ్యగారు తలకు ఒంటికి నర్సింగాపురం నువ్వులనూనె అంటుకొని స్నానం చేస్తాడంట, ఒళ్లు రుద్ది అంటేందుకు చాకలి పిచ్చిన్న అప్పుడే వచ్చి కూర్చొని ఉండాడు. లేటు చేయమాక. అయ్యగారు కోప్పడుతాడు. అనేసి వెంకటేశు చెప్పేది వినిపించుకోకుండా వేరేవాళ్లను పిలిచేందుకు పరుగెత్తిపోయాడు పొండయ్య. ఇంట్లో వెంకటేశు తండ్రి రాధయ్యకు గతవారం రోజులుగా పట్టుకున్న జ్వరం వదలట్లేదు. ఊర్లో చిన్నచితకా జబ్బులకు వైద్యం చేసే మంగలి రాధన్నకు తన జ్వరానికి తన మందులు పనిచేయడం మానేసినట్లుంది. రాధయ్యకు వయస్సు పైబడుతోంది. కొడుకు వెంకటేశే ఊర్లో ఈ పనులన్నీ చేస్తున్నాడు.

'ఈ రోజు ఆదివారం కదా నాయన్ను పేటకు తీసుకెళ్లి ప్రయివేటు డాక్టర్‌కన్న చూపించి, మందులు తీసిద్దామనుకుంటే, ఇంత తెల్లారుగట్లన్నే పెద్దయ్యగారి నుంచి పిలుపొచ్చే. ఆపై ఊర్లో నుంచి ఇంకెన్ని పిలుపులొస్తాయో తెలియకపోయే. అయినా చూద్దాం ఎట్లయితే అట్లవుద్ది. మధ్యాహ్నం పైనున్న అదంసాయబు ఆటోలో నాయన్ను పేటకు తీసుకెళ్లి డాక్టరుకు చూపించాల్సిందే. అని తనలో తనే అనుకుంటు ఒక నిర్ణయానికి వచ్చాడు వెంకటేశు. వెంకటేశు అడపాన్ని సద్దుకున్నాడు. అందులోని వస్తువుల్ని ఒకసారి చూచుకున్నాడు. క్షవరం కత్తి, కత్తెర, సబ్బు, బ్రష్, గోరుగాలు, కొత్త బ్లేడు, ఎందుకైన మంచిదని చిన్న తువ్వాలు, వేడినీళ్లు పోయించుకునేందుకు మంగలి గిన్నె, పాత దువ్వెన పక్కన పడేసి కొత్త దువ్వెన ఎత్తుకున్నాడు. ఇంక ఆలస్యం చేయకుండ పెద్దయ్యగారింటికి పరుగులాంటి నడకతో సాగిపోయాడు.

ఆనాడు ఊరి పెద్దల్ని 'కామందులు' అనేవారు. అందుకే ఆ పేరుకు కొనసాగింపుగా ఊరిపెద్దను పినపెద్ద, మునసబు, సర్పంచి అనే పేర్లతో పిలవడం జరుగుతూనే ఉంది, పళ్లూడ కొట్టుకునేందుకు ఏ రాయి అయితేనేమి? అనే సామెతను గుర్తుకుతెస్తు.

మంగలి వెంకటేశు పెద్దయ్యకి ఎంతో ప్రయాసపడి, ఎలుగుబంటికి జూలు కత్తిరించి సోకు చేసినట్లుగా క్రాపు కత్తిరించాడు. మూతి మీది మీసాల జోలికి పోకుండా గడ్డం వెంట్రుకలను నున్నగా గొరిగేశాడు. మీసం వెంట్రుక ఒక్కటి తీసినా, తన రోషం తగ్గుతుందని భయపడేవాడు పెద్దయ్య. అందుకే వెంకటేశు మీసం జోలికి పోలేదు. దాని జోలికి పోతే ఏమౌతుందో తనకు బాగా తెలుసు. అయినా ఈ క్షవరం చేస్తున్నంత సేపు పెద్దయ్య తిట్లతో వెంకటేశుని అదరగొట్టేశాడు. వెంకటేశు చెవిటివాడిలా తనను కాదులే అన్నట్లు ఊకొడుతూ ఉండిపోయాడు. చివరగా గోరుగాళ్లతో కాళ్ల గోర్లు కత్తిరించాడు. వెంకటేశు చేయాల్సిన పని పూర్తి అయ్యింది. ఒంగిఒంగి దండాలు పెడుతూ వెంకటేశుపెద్దయ్యగారింటి గడప దాటీదాటంగానే, బందల దొడ్డిలో నుంచి ఉచ్చులు తెంచుకున్న దొంగ గొడ్డులా ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకుని పరిగెత్తాడు... ఇంకా అక్కడ ఉంటే ఇంకేమైన పనులు చెప్పి అడ్డుపుల్ల వేస్తాడేమోనని.

చాకలి పిచ్చన్న చేతులు కట్టుకుని పెద్దయ్య ముందు నిలబడ్డాడు. "ఏరా పిచ్చన్న! నిన్ను కూడా బ్రతిమాలాల్నా. ఏం! నూనెరుద్ది ఒళ్లు పట్టవా?' అని అధికారంతో హుంకరించాడు కావలనే.

లేదు లేదు సామి!నేను సిద్ధంగా వుండాను. నువ్వులనూనె వేడిచేసి తలకు, ఒంటికి పట్టించేందుకు మీరు కొంచెం అనువుగా ఆ బండమీద కూర్చోండి సామి' అని అనంగానే పెద్దయ్య గుడ్డలన్ని విప్పేశాడు. పటాపట్ గీతల అరసెడ్డీతో, బానపొట్టతో, నల్లనల్లగా నిగనిగలాడే నాటుసారాయి కాచే పెద్ద బానలా కనిపించాడు చాకలి పిచ్చన్నకు. చాకలి పిచ్చన్నకు ఈ అవతారం కొత్తేమి కాదు. వీడు పుట్టినప్పటినుండి గేదెను నీళ్లలో కడిగినట్లుగా, నూనెతో రుద్దిరుద్ది తోమి ఇస్త్రీ చేస్తానే ఉండాను కదా, వీడి దరిద్రం ఎప్పుడు తీరుతుందో ఏమో అని లోలోన గొణుక్కుంటూ ఉన్నాడు.

'గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నాడంట' అనే సామెతలాగా పెద్దయ్యకి వినిపించకపోయిన అనుమానిస్తూనే 'ఏందిరా పిచ్చన్న! నీలో నువ్వే గొణుక్కుంటున్నావు, ఎవర్నిరా తిడుతావుండావు? అంటూ కనురెప్పలు ఎగరేసాడు పెద్దయ్య మీసం దువ్వుకుంటు. "లేదు సామి! నేనెవర్ని పల్లెత్తు మాట' అనను కదా సామి. ఏదో జాతర ఏల పదాలు గుర్తొచ్చి నాలో నేనే పాడుకుంటున్నాను సామి' అని సర్దుకున్నాడు. పెద్దయ్య మీసాలపై మళ్లీ చేత్తో నూనె రాసిన చోట సవరించుకుంటున్నాడు, గర్వంతో!

'వీడికి మర్దన చేయడం కంటే యానాది సుబ్బన్న ఏట్లో యనుముల్ని రుద్దికడగడమే ఎంతో మేలుగా వుంటుందేమో! అని ఆనందపడుతున్నాడు పిచ్చిన్న. అప్పటికే ఇంట్లో నుంచి తాను కోసిచ్చిన నాటుకోడి మాంసం, కూర పులుసు వాసన ముక్కు పుటాలని బద్దలుచేస్తోంది. చాకలి పిచ్చన్న నోరు ఊరిపోతోంది...!

పెద్దయ్యకి ఆదివారం అయితే తెల్లారేసరికి ఉదయం టిఫిన్‌లోకి, ఇడ్డెన్లకు నాటుకోడి కూర తప్పక ఉండాల్సిందే. దళితవాడలో తోటినాగన్న గుడ్లకు వచ్చిన మంచి పెట్టకోడిని శనివారం రాత్రే పెద్దయ్యగారింటి గంపకిందకు చేర్చాల్సిందే.

ఆదివారం ఉదయాన్నే చాకలి పిచ్చన్నో, చాకలి పెద్దోడో? పెద్దయ్యగారు తలస్నానం చేసేలోగా ఆ కోడిని కోసి వంటకు సిద్ధం చేసి ఇవ్వాల్సిందే ఈ పద్ధతి ఇలా ఇన్నాళ్లుగా జరుగుతా వుందో.. లెక్కకట్టడం కష్టమే!

ఇంతలోగా కరమల పెద్దన్న వచ్చి దూరంగా నిల్చుని ఉన్నాడు, పెద్దయ్యని ఆ అవతారంలో చూడలేక, కాని పెద్దన్న అంతదూరంగా నిలబడి వుండటం పెద్దయ్యకి ఇది ఎంతో గౌరవంగా అనిపించింది. 'పెద్దన్న! పదినిమిషాలు వరండాలో కూర్చో, ఆ తర్వాత నేను వచ్చి మాట్లాడుతాను' అని అంటు స్నానం చేసేందుకు జలజారు గుంత దగ్గరికి పోయాడు.

ఒంటి దురద పోడానికి అరగంట పట్టింది. చాకలి మునిరాజు చలువచేసి తెచ్చిన పొడిబట్టల్ని పెద్దరెడ్డికి పాపక్క అందించింది. పెద్దయ్య అవురావురమని బకాసురుడిలా ఆకలితో ఉన్నాడేమో ఆ బట్టల్ని ఒంటికి చుట్టుకుని అట్లే వంటింటిలోకి దూరాడు. వేడివేడిగా నాటుకోడి కూర పులుసుతో ఒక డజను ఇడ్లెన్నలను లాగించేశాడు వెనకముందు చూడకుండా అప్పుడు గుర్తొచ్చింది కరముల పెద్దన్న వచ్చిన విషయం. నేరుగా బయట వరండాలోకి వచ్చాడు. అప్పటికే కరమల పెద్దన్నతో పాటు తాను రమ్మన్న కుమ్మరి యేసన్న, మేదర సుబ్బన్న, స్వర్ణకార్లు, కృష్ణమాచార్యులు, వడ్లోల్ల గంగాధరం, రాజన్న మందడి,కరణం సుబ్రమణ్యం పిళ్లే తోటి నాగన్న తదితరులు అక్కడికొచ్చి ఎదురుచూస్తున్నారు.

వీళ్లని చూస్తుంటే పెద్దయ్యకి ఎంతో ఆనందమేసింది. తన హోదాను చూసుకుని ఈ కులవృత్తుల వాళ్లు ఎంత నేర్పరులైతేనేమి? ఎంత విజ్ఞానమంతులైతేనేమి? తన ముందు దేహీ అంటు నిలబడాల్సిందే కదా! అని లోలోన అహంతో సంబరపడిపోతూ... తను వారిని రమ్మన్న విషయం మరచినట్లుగా నటిస్తూ.. 'ఏమయ్యా! అందరు ఒకేసారి వచ్చేసారే? ఏమి కథ?' అంటుంటే అందుకు కుమ్మరి యేసన్న 'అయ్యా పెద్దయ్యగారు! తమరే అర్జెంటుగా రమ్మన్నారని సాకే పొండన్న మా ఇళ్లకు వచ్చి పిలిస్తేనే ఇలా మేమందరం కలిసి వచ్చామయ్యా, అంతేగాని ఈ ఆదివారం పొద్దున్న వేరే పని పెట్టుకుని రాలేదు సామి' అని అన్నాడు.

'లేదురా యేసయ్య నేను ఆ విషయం మరచిపోయా, ఏమైతేనేమి మీరందరు కలిసి రావడం ఎంతో మేలైంది. లేకుంటే తలారితో చెప్పి జాతర విషయంగా దండోరా వేయించి గుడికాడ మీటింగు పెట్టించు ఏర్పాటు చేయాల్సి వుండేది. నిజానికి ఏ ఊరిలోనైనా ఏ పని జరగాలన్న మీ కులవృత్తుల వాళ్లే మూలస్థంభాలు కదా. అందుకే మొదట మీతో చర్చించే జాతర విషయంలో ఒక నిర్ణయానికి వద్దామని మిమ్మల్ని రమ్మన్నాను. ఈ వేసవి కాలంలో ప్రతి యేటా మన ఊరి గంగమ్మతల్లికి కట్టుగా గంగమ్మ జాతర ఏర్పాటు చేయాలి. చుట్టుపక్కల ఊర్లల్లో మన ఊరిపేరు నిలిచిపోవాలి గతంలో లాగానే' అంటు..

'కరమల పెద్దన్న గంగమ్మ తల్లికి కొత్త కొయ్య రథంతో పాటు చెక్కబండి మిగిలిన వాహనాలను జాగ్రత్తగా చేసిపెట్టాలి'.

'చాకలి పిచ్చన్న వాళ్ల కుటుంబం యావత్తు రేయంబవళ్లు జాతర కార్యక్రమాల్లో చాటింపు కాడి నుంచి బలి వ్యవహారాలు చూసుకోవాలి.' 'వడ్లోళ్ల గంగాధరం దేవరమాను నిలబెడతాడు. దానికి కుమ్మరి యేసన్న అమ్మవారిని బంకమట్టితో అలంకారాలు చేసి జాతర సమాప్తిలో అమ్మవారి చెంప చెరిగే వరకు, అమ్మవారి విగ్రహాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి'. 'మేదర సుబ్బన్న వెదురు' తడికెలు, గంపలు, బుట్టల్ని జాతర అవసరానికి తగినంత అల్లిపెట్టుకోవాలి. రాజన్న మందడి జాతరకు కావాల్సిన పొట్టేళ్లను. పోతుల్ని సిద్ధం చేయాల్సి వుంటుంది. కరణం సుబ్రమణ్యం పిళ్లె నాకు చేదోడు, వాదోడుగా ఉంటూ జాతర లెక్కలు, పక్కలు చూసుకుంటాడు. మేళం సంగతి రాధయ్య, వెంకటేశు చూసుకుంటారు. కొమ్ములు, ఫలకలు, డబ్బులు విషయం మన్నారం చెంగడు, సంగీతం మునెయ్యలు చూసుకుంటారు. తోటి నాగన్నకు జాతర విషయంగా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ కార్యక్రమాన్నంతా తనపైన వేసుకుని చివర్లో ఊరి చుట్టూ, పొలాల్లో 'బలి' కూడా చల్లాలి, ఒకచోటు కూడా తప్పిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాగన్నదే. మిగతా మనవాళ్లంతా వారి వారి పనులు చేస్తు గంగమ్మ జాతరలో భాగస్వాములు కావాలని మిమ్మల్ని కోరుతా వుండాను..." అని పెద్దయ్య తన ఉపోద్ఘాతాన్ని ముగించాడు.

> అందుకే దాపరికం లేకుండా ఊరిపెద్దకు, మిగతా పెద్ద రైతులకు, ఊరిలో తాము బాకీ వున్న విషయాన్ని కులవృత్తుల వాళ్లందరూ రూ.100ల స్టాంపు పేపర్ మీద రాయించి ఆ మండల అధికారి ద్వారా కలెక్టర్‌కు అందజేశారు... ముందుజాగ్రత్తగా! లేకుంటే ఊరిపెద్ద పెద్దయ్య దౌర్జన్యానికో, ఉపద్రవానికో బాధపడాల్సి వుంటుందని, దీంతో ఊరిపెద్ద నోట్లోకి వెలక్కాయ అడ్డుపడ్డట్టైయింది. ఇటు మింగలేక అటు కక్కలేని పరిస్థితి ఏర్పడింది.

ఇంతలో చేతులు నులుముకుంటు మేదర సుబ్బన్న "అయ్యా పినపెద్ద! ఇప్పటికే అందరం నిండా అప్పుల్లో మునిగిపోయి ఉన్నాం. పోయినేడు జాతర ఖర్చులకు. మీ దగ్గర తీసుకున్న అప్పుల్ని ఇంకా జమ చేయలేకపోతున్నాము. ఈ ఏడు ఫలితంగా వచ్చిన మేరగింజలు తిండికి సరిపోవడం లేదయ్య." అంటుంటే.. కుమ్మరి యేసన్న అందుకున్నాడు. "నిజమే కదా సామి! మా అందరి మనసుల్లో ఉన్న మాటే సుబ్బన్న చెప్పేశాడు. మన ఊళ్లో జాతర జరగతావుంది అంటే చుట్టుపక్కల ఉండే మన బంధు జనాలంతా మన ఇండ్లకు వచ్చి వాలిపోతారు. ఎందుకంటే మన గౌరవం కోసం బంధువుల్ని పిలవడం మన ఆనవాయితీ కదా సామి." అంటుంటే.. పెద్దయ్యగారి మాటకు ఎప్పుడూ ఊ..కొట్టే కరమల పెద్దన్న కూడా మొదటిసారిగా నోరువిప్పాడు. "పెద్దయ్యగారు! మీకు తెలియంది లేదు. జాతర అంటే డబ్బు, దస్కంతో కూడుకున్న పని. ఈ ఏడాదంతా వానలు సరిగా పడకుండా కరువు తోడై రైతులకు పంట ఫలసాయం అంతంత మాత్రమే వచ్చింది కదా. వాళ్లు కూడా మాకివ్వాల్సిన మేరగింజల్ని మా అవసరాలకు తగినంతగా ఇవ్వలేకపోయారు. ఇది మీకు తెలిసిన సంగతే. ఈ పరిస్థితుల్లో జాతర ఖర్చులు తడిసి మోపెడు అవుతాయి. వాటిని అందరం పెట్టుకోగలమా? అనే సందేహం ఉందయ్య. మీకు చెప్పుకోలేక మాలో మేమే బాధపడుతూ ఆలోచించుకుంటున్నామయ్యా" అంటూ తన పేదరికాన్ని నిలబెట్టుకుంటూ చల్లగా చెప్పాడు కరమల పెద్దన్న.

వారి మాటలు వింటుంటే పెద్దయ్యగారికి లోపల మంట రగులుకుంటున్నట్లుగా ఉంది. పూడుపాములు కూడా పడగలెత్తి బుసలు కొడుతున్నట్లు అనిపించింది. అది బయట పడకుండా పగలబడి నవ్వేస్తూ "అంటే ఏందబ్బా! మీ ఉద్దేశ్యం మన ఊరిలో జాతర చేయడం కుదరదంటారా?" అంటూ "ఏం పెద్దన్న! నువ్వు కూడా వీళ్లని వెనకేసుకువస్తున్నావా? నా మాటకు మీరందరు అడ్డుపుల్ల వేస్తావుండారే. జనాల్లో తెలివి పెరిగిపోతావుందే? తగ్గించుకోండి. ఊరి కట్టుబాట్లు తెలుసు కదా. జాగ్రత్త" అంటూ హెచ్చరికలాంటి బెదిరింపు చేశాడు.

"అదేం లేదయ్యా! ముందు మాకు జరుగుబాటు ఉండాలి కదా. జాతర కోసం పోయినేడు మీ దగ్గర చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కూడా చిల్లర కాసులు లేవయ్యా. ఇంట్లో పిల్లాజల్లల ఖర్చులు, ముసలాముతకలకు వైద్యం ఖర్చులు, దీంతోపాటు మా అందరి కుటుంబాల్లో పిల్లలు పెళ్లీడుకు వచ్చేశారు. వాళ్లకి పెళ్లిళ్లు జరిపించాల. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి మాది. ఎవరి బాధలు వారికున్నాయయ్యా. ఎవరికి చెప్పుకోవాలి" అంటుంటే కుమ్మరి యేసన్న అందుకున్నాడు. "లేదు సామి! పెద్దయ్యగారు, మీ మాట వినలేదని కోపం

వద్దు. ఊర్లో గంగమ్మ తల్లికి జాతర చేయడం మాకు ఎంతో ఇష్టంగాని, ఆ ఖర్చులని తట్టుకునే శక్తి మాకు లేదయ్యా, ఒకవేళ పెద్దమనసుతో ఖర్చులన్ని పెట్టి తమరు జరిపించినా, మా బంధుజనాలకు తిండితిప్పల ఖర్చు మాకు ఉండనే ఉంటాయి కదా సామి. వాటిని కూడా తట్టుకునే స్థితిలో లేం, ఊర్లో మాతో బాటు చిన్నాచితక రైతులు కూడా ఎందరున్నారయ్యా ఆలోచించండి' అంటూ ఒక తీర్మానం లాంటి సూచన చేశాడు కుమ్మరి యేసన్న. తమ అందరి మాట ఇదేనంటూ.

కలలో కూడా ఊహించని ఈ పరిణామం ఊరిపెద్ద.... పెద్దయ్యగారిని కలవరపరిచే ఉంటుంది. ఇన్నాళ్లుగా ఊరిలో తన మాటకు ఎదురులేదనుకున్న ఊరి పెద్దరికానికి ఇప్పుడు మచ్చ పడేటట్లుగా ఉందని తెలిసిపోయింది. ఇన్నిదశాబ్దాలుగా పల్లెల్లోని కులవృత్తుల వాళ్లను తమ మోచేతి నీళ్లు తాగిస్తూ, సంవత్సరం పొడవునా, అన్ని పనులు చేయించుకుంటూ, తాము ఇచ్చే మేర గింజలు, ఇనాములతోపాటు అప్పులు ఎరవేస్తు పండగ, పబ్బాలు, జాతర్లను ప్రోత్సహిస్తూ అప్పుల్లో పడి బ్రతికి బట్టకట్టేటట్లుగా అలవాటు చేశారు. వీటిని తీర్చుకోవాలంటే వీరు భూస్వాములు, పెద్ద రైతుల మీద, ఊరి పిన పెద్దలు (రెడ్లు), వంుననబంలం, పంచా యతీ ప్రెసి డెంట్‌లు, సర్పం చ్‌ల మీద ఆధారపడాల్సిందే. ఇప్పటికీ పల్లెల్లో ఇదే పద్ధతి ఇదే ఆచారం. ఇది ఒక ఊబి. పండగలని, జాతర్లని ఊరి మెరవన్లని, ఉత్సవాలని, మన సంప్రదాయం, సంస్కృతి అంటూ ప్రేరేపిస్తూ, వాటిని చేయకపోతే ఊరికి అరిష్టం అంటూ భయపెట్టి, బెదిరించి తమ ఆధీనంలోకి తెచ్చుకునేవారు.

పోయిన సంవత్సరం పండగలకని, జాతర్లకని పెద్దయ్య దగ్గర అప్పులు చేసి తీర్చలేని పరిస్థితి కలిగినప్పటి నుంచి వీళ్లల్లో ఏదో తెలియని మొండి ఆలోచన అంకురించింది. వారి బాధల్ని, స్థితిగతుల్ని మూకుమ్మడిగా అందరూ ఒక్కటై వారే సారించుకోవాలని.. తినోతినకనో, భయభక్తులతో ఒకరి కింద ఆధారపడి బతకడానికి ఇకనైన చరమగీతం పాడేందుకు సిద్ధమైపోయారు. అందుకే చాపకింద నీరులా, తమలోని ఆశయాన్ని మరో కంటికి తెలియకుండా తామంతా ఏకమై ఏకతాటిపై నిలవాలని ఎప్పుడో తీర్మానించుకున్నారు. 'తాము జాతరలో భాగస్వాములు అయ్యేందుకు ఆర్థికంగా సిద్ధంగా లేమని, ఉన్న అప్పులు తీర్చేందుకు కూడా ఒక సంవత్సరం గడువు ఇవ్వాల్సిందిగా పెద్దయ్యగారికి కరాఖండీగా చెప్పేశారు. తాము ఆ రోజు నుంచి కొత్త అవకాశాలు వెతుక్కుంటూ.. పిల్లల్ని చదివించుకుని సమాజపరంగా తాము కూడా ఎదగాలన్న ఆలోచనతో ముందుకు వెళ్లేందుకు సంసిద్ధతను చాటింపువేశారు. అవసరానికి వచ్చి ఊర్లో రైతులకు సాయం అందించేందుకు తాము ఎప్పుడూ సిద్ధమేనని తెలిపారు.

అందుకే దాపరికం లేకుండా ఊరిపెద్దకు, మిగతా పెద్ద రైతులకు, ఊరిలో తాము బాకీ వున్న విషయాన్ని కులవృత్తుల వాళ్లందరూ రూ.100ల స్టాంపు పేపర్ మీద రాయించి ఆ మండల అధికారి ద్వారా కలెక్టర్‌కు అందజేశారు... ముందుజాగ్రత్తగా! లేకుంటే ఊరిపెద్ద పెద్దయ్య దౌర్జన్యానికో, ఉపద్రవానికో బాధపడాల్సి వుంటుందని, దీంతో ఊరిపెద్ద నోట్లోకి వెలక్కాయ అడ్డుపడ్డట్టై యింది. ఇటు మింగలేక అటు కక్కలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్కొక్కరే పట్టణం వైపు ప్రయాణం కట్టే శారు. ఇప్పుడు ఊళ్లో ఇండ్లు బోసిపోయాయి. ఈ పరిస్థితి చూస్తుంటే ఒక్కసారిగా ఒంట్లోని సత్తువంతా పోయి ఒళ్లు చచ్చుబడిపోతున్నట్లు పెద్దరెడ్డి దిగాలు పడిపోయాడు. అప్పటి నుంచి పగలే కాదు రాత్రిళ్లు కూడా పెద్దరెడ్డి పాలిటి భూతాలై భయపెడుతున్నట్లు మేలుకునే ఉండేవాడు. పెద్దరికానికి విలువ లేకుండా పోయింది. వందిమాగధులు తగ్గిపోయారు. నిదుర దూరమైపోయింది. రాజకీయ వాసనలతో ఊరు రూపే మసకబారి పోతూ ఉంది. పెద్దరెడ్డికి మాత్రం రోజూ తూర్పు పొద్దు మొలిచి బారెడెక్కినా తాను చీకట్లో ఉన్నట్లే ఉంది. ఇప్పుడు కరమల పెద్దన్న, మంగలి రాధన్న, వెంకటేశు, కుమ్మరి యేసన్న, మేదరి అదెయ్యలాంటి అనేకుల జీవితాలలో కొత్త పొద్దు పొడిచినట్లుగా ఉంది.

✦

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

పొడవు మెడ తెగ

వివరం

ఉత్తర థాయిల్యాండ్‌లోని మై హాంగ్ సన్ నుంచి బర్మా సరిహద్దు దిశగా 25 కి.మీ. ప్రయాణిస్తే అక్కడ మనకో పల్లెటూరు కనిపిస్తుంది. ఆ ఊరిపేరు బాన్ నాయ్‌సోయ్. ఆ ఊరిలోకి అడుగుపెట్టగానే ఆంగ్ల అక్షరం 'వి' ఆకారంలో వుండే కంఠాభరణాలని ధరించిన కొందరు మహిళలు కనిపిస్తారు. నవీన నాగరిక జీవనానికి ఎంతో భిన్నంగా వుంటుంది ఆదివాసీ తెగల జీవనం. ఆ తెగ మహిళల ద్వారానే కారెన్ తెగ పొడవు మెడ తెగగా ప్రపంచానికి తెలిసింది. ఇంతకీ వీళ్లెవరనేదే ఈ వారం వివరం.

తూర్పు బర్మా సరిహద్దు ప్రాంతంలో వుండే ఈ తెగలో పడాగు కారెన్ ఉప తెగ. వీళ్లనే లేకుర్/కాయన్ అంటారు. ప్రస్తుతం భూమ్మీద జీవనం కొనసాగిస్తున్న ఆదిమ జాతుల్లో ఓ తెగ ఇది. ఇత్తడితో తయారుచేసిన వలయాకార కంఠాభరణాన్ని ధరించే ఈ తెగ మహిళల వల్ల పొడవు మెడ తెగగా ప్రపంచానికి పరిచయమయ్యింది పడాగు. వాళ్లు ధరించే ఆ ఆభణం దాదాపు ఐదు కిలోల బరువుంటుంది. ఇత్తడితో చేసిన ఈ ఆభరణాలని ఐదేళ్ల వయసు నుండే ఆడపిల్లలు ధరించే ఓ సాంప్రదాయం ఇప్పటికీ ఈ తెగలో కొనసాగుతోంది. పదకొండేళ్ల వయసు నుంచి ఇలా ఆభరణంలో కొత్త వలయాలని చేర్చుతుంటారు. నాలుగేళ్లకోసారి వాటి పరిమాణాన్ని పెంచే ప్రక్రియలో భాగంగా పాతవాటిని తొలగించేందుకు వాటిని కరిగిస్తారు.

ఆ సమయంలో మహిళలు కొన్నిసార్లు తీవ్ర గాయాల పాలవుతారు. అయితే తర్వాత ఈ అభరణం తయారీలో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. పిల్లలు రెండుకిలోల బరువుండే ఆభరణాలని ధరిస్తే 26 వలయాలతో ఐదు కిలోల పైబడిన ఆభరణాలని మహిళలు ధరిస్తారు. పొడవు మెడ మహిళలుగా పిలిచే ఈ మహిళల మెడ భాగం నిజానికి సాధారణ పరిమాణంలోనే వుంటాయి అయితే వి ఆకారంలో వీళ్లు ధరించే కంఠాభరణాల వల్ల మెడ కాస్త సాగినట్టుగా నిటారుగా కనిపిస్తుందనేది వాస్తవం.

శరణార్థి తెగ

ఈ తెగకి సంబంధించిన ఎన్నో వాస్తవాలు ఇప్పటికీ బైటి ప్రపంచానికి తెలీదు. బర్మా రాజకీయ సంక్షోభం పరిణామాల అనంతరం 1900 చివర్లో బర్మాలోని కాయా ప్రాంతం నుండి పారిపోయి పడాగు థాయిల్యాండ్‌కి చేరుకుంటే బర్మాలోని కారెన్ తెగ ప్రజలు ఇప్పటికీ స్వతంత్ర్యం కోసం పోరాటం చేస్తున్నారు. వీరికి సొంత భాష కూడా వుంది. మొత్తంగా వీరి జనాభా 40 వేల కంటే తక్కువ. వీరిలో కొందరు మై హాంగ్ సన్ ప్రావిన్స్‌లో శరణార్థులుగా నివసిస్తే 2005 నుంచి చియాంగ్ డావ్ ప్రాంతంలో మరో బృందం నివాసం వుంటోంది. వీరిలో ఎక్కువ మంది క్రైస్తవ మతాన్ని నమ్మితే 10 శాతం మంది బౌద్ధమతాన్ని పాటిస్తున్నారు. మహిళలు వలయాకరంలో వుండే ఆభరణాలని ఎక్కువగా ధరిస్తారు. ఇలా ఆభరణాలని ధరించడానికి తరతరాలుగా కొనసాగుతున్న కొన్ని మూఢనమ్మకాలే కారణం. అయితే మగవారు మాత్రం ఎలాంటి ఆభరణాలని ధరించరు. రోజు వారీ పనుల్లోనూ వీరి పాత్ర కాస్త తక్కువే. వ్యవసాయం, పశుపోషణ, చేతివృత్తులు వీరి ప్రధాన జీవనాధారం. వరి, పత్తి, పొగాకు

పంటల సాగు పనుల్లో ఎక్కువగా మహిళలే పనిచేస్తారు. కొందరు పురుషులు పొలం పనుల్లో మహిళలకి సాయపడతారు. మగ్గం నేతలు, హస్తకళల్లోనూ ఈ తెగ మహిళలు నిష్ణాతులే. ఇళ్ల ముందే స్టాల్స్‌ని ఏర్పాటుచేసి వాళ్లు తయారుచేసిన వస్తువులని అమ్ముతుంటారు. ఇక్కడ అమ్మే వస్తువులన్నీ సాధారణ ధరలోనే దొరుకుతాయి. కొత్తవారిని ఆప్యాయంగా స్వాగతం పలకడమే కాదు వారికి హస్తకళలన్నీ నేర్పిస్తుంటారు. అయితే పర్యాటకులని కట్టిపడేస్తోంది మాత్రం వాళ్ల కంఠాభరణాలే. అలా ఎక్కువమంది వారి కంఠాభరణాలపై మనసు పారేసుకుంటున్నారు. అందాన్ని రెట్టింపు చేసే ఈ ఆభరణాలని ధరించడం తేలిక కాదని తెలుసుకున్న కొందరు మహిళల్లో ఏళ్ల తరబడి ఈ తెగ మహిళలు వాటిని అంటిపెట్టుకుని వుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

– శర్వాణి

సామాజిక స్పృహకు కథారూపం

సమాజంలో వేళ్లూనుకొని వున్న అనేక రుగ్మతలకు కథారూపం 'రేయి వీడని నక్షత్రం' కథాసంపుటి. కొండవలస శ్రీనివాసరావు రచించిన ఈ సంపుటిలోని 26 కథలూ సామాజిక స్పృహతో కూడినవే. ఈ మొత్తం కథలలోని కథావస్తువు, వ్యక్తులూ, సంఘటనలూ నిత్యజీవితంలో మనకు తారసపడే యదార్థ సంఘటనలే. రచయిత ఉపాధ్యాయుడు కూడా కావడంతో నిజాయితీతో కూడిన భాషాపటిమతో పాటు తన పరిశీలనలోని అనుభవాల నుంచి ఈ కథలను అక్షరీకరించినట్టుగా కనిపిస్తుంది. అన్ని కథల్లోనూ ఒక సందేశం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

'మీ సరదా కోసం, మీ సుఖం కోసం మీరు ఇలా వస్తే, నా అవసరాలు తీర డబ్బు అవసరమై నా వంటి 'మధ్యతరగతి మానవతి' మీవంటి భర్త దగ్గర వ్యభిచారం చేసి డబ్బు సంపాదించి ఇల్లు గడపడంలో తప్పులేదనించి ఇలా మీ దగ్గరకు వచ్చాను' అంటూ తాగుబోతు, వ్యభిచారి అయిన భర్తకు బుద్ధి చెప్పే ప్రయత్నం చేసిన ఓ భార్య కథ 'మధ్యతరగతి మానవతి'. హృదయాన్ని కదిలించే కథ 'ఆకలి'. ఏ అనుబంధంలేని ఓ వృద్ధుడి ఆకలి తీర్చడం కోసం... కామాంధుల ఆకలికి బలైపోయిన భిక్షగత్తె కథ ఇది. ఓ ముద్ద అన్నం పెట్టమని అర్థించిన భిక్షగత్తె కూడా మారువేషంలో వచ్చిన రంభలా కనబడుతుంది. 'నీకు ఆకలిగా వుంది... అన్నం కావాలి. మాకు ఆకలిగా వుంది... నువ్వుకావాలి' అంటూ వారి ఆకలి తీర్చుకున్న మానవ మృగాల కథ నేటి సామాజిక వ్యవస్థలోని లోపాలకు అద్దం పడుతుంది. నాగరికత ముసుగులో నేటి సంస్కృతి ఎలా దిగజారిపోతున్నదో తెలిపే కథ 'మేడిపండు'. స్వంత ఊరు స్వర్గం కంటే గొప్పదని తలచి అతి కష్టం మీద సొంతూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వచ్చిన వ్యక్తికి 'మేడిపండు'లా కనిపిస్తోన్న ఊరు అసలు స్వరూపం తెలుసుకొని మదనపడిన వైనం... చాలామందికి అనుభవమే. ఎదుటివారికి ఆనందం కలిగించడంలోనే దేవుడున్నాడని నమ్మి, వారి ఆనందంలో దేవుణ్ని చూసే వ్యక్తుల కథ 'దేవుడు ఎక్కడున్నాడు?'. బంగారు పంజరం లాంటి జీవితం నుంచి విశాల ప్రపంచంలోకి స్వేచ్ఛగా ఎగిరిపోవాలనే తపనతో తహతహలాడిపోయే యువతి కథ 'రేయి వీడని నక్షత్రం'. సిరిసంపదలు, భోగభాగ్యాలు, నౌకర్లు అందించలేని ఒంటరితనం నుంచి ఆత్మీయతను వెతుక్కుంటుంది. అతను కరుడుగట్టిన దొంగ అని తెలిసినా అతని కరకుదనంలోని ఆత్మీయతను చవిచూస్తుంది. 'బీడువారిన నా జీవితానికి ఈ తొలకరి జల్లు ఈ జన్మకు చాలు' అనుకుంటుంది. కోరికలను అదుపు చేసుకోలేని ఆ యువతి మానసిక సంఘర్షణ, అంతరంగ మథనం చక్కగా విశ్లేషించారు రచయిత.



పుస్తకం పేరు : రేయి వీడని నక్షత్రాలు
రచయిత : కొండవలస శ్రీనివాసరావు
పేజీలు : 218, **వెల** : 250
ప్రతులకు : కొండవలస శ్రీనివాస రావు, క్వా నెం: 85/3, రైల్వే ట్రాఫిక్ కాలనీ జెమ్‌షెడ్ పూర్-831002.
సెల్ : 9801192088

ఇవేకాకుండా ఇంకా- కొవ్వొత్తి, అయ్యంగార్ హోటల్ వంటి చాలా మంచి కథలు ఇందులో వున్నాయి. వీటితోపాటు మరో ఐదు కవితలు కూడా ఈ పుస్తకంలో అందించారు. అందరూ చదవదగిన మంచికథలు ఈ సంపుటిలో చాలా వున్నాయి.

- రాజాబాబు కంచర్ల

సాహసం సాహిత్యం కలబోసిన కృష్ణదేవరాయలు

రాజ్యం వీర భోజ్యమన్నారు. ఎదిరించిన శత్రువులను సంహరించి, రాజ్యాన్ని విస్తరింపజేసి అఖండ సామ్రాజ్యాన్ని స్థాపించి, పేరు పొందిన చక్రవర్తులెందరో వున్నారు. అలాంటి వారిలో కృష్ణదేవరాయలు ఒకరు. రాయల జీవిత విశేషాల గురించి, విశిష్ట పరిపాలనా గురించి ఎన్నో వివరాలను తెలుపుతుంది 'శ్రీ కృష్ణదేవరాయలు' నాటకం. ఈ నాటకం హైదరాబాద్ ఆకాశవాణిలో 13 వారాల పాటు ధారావాహికంగా ప్రసారమై అశేషశ్రోతల అభిమానం చూరగొన్నది. మొదటి నుంచి చివరి వరకు ఎక్కడా ఆపకుండా చదివిస్తుంది ఈ పుస్తకం. తుళు వంశానికి చెందిన నరసానాయుడికి రెండవ భార్య సంతానం శ్రీకృష్ణనాయకుడు. మొదటి భార్య కొడుకు వీర నరసింహరాయలు. అతని మంత్రి తిమ్మరుసు. వీరనరసింహరాయలు తన అవసాన దశలో కృష్ణనాయకుణ్ణి చంపి, తన కుమారునికి పట్టాభిషేకం చేయమని కోరతాడు కానీ తిమ్మరుసు ప్రజలను పాలించడానికి సమర్థుడైన రాజు కావాలని కోరతాడు. కృష్ణరాయలను విజయనగర సామ్రాజ్యానికి రాజుగా పట్టాభిషేకం చేస్తాడు.

ఈ నాటకంలో రెండు కొత్త విషయాలు తెలుస్తాయి. శ్రీకృష్ణ దేవరాయల పేరు మొదటి నుంచీ అదే అనుకుంటాము కానీ రాయల పట్టాభిషేకానికి ముందు ప్రజల సమక్షంలో తిమ్మరుసు రాయ అనే గౌరవ బిరుదును కృష్ణనాయకుడికి ఇచ్చాడని ఈ పుస్తకం చదివాక తెలుస్తుంది. అప్పటి నుంచి కృష్ణదేవరాయలుగా పిలువబడుతున్నాడని గ్రహిస్తాము. రాయల చిన్న భార్య చిన్నా దేవి ముందుపేరు సంగా అని తెలుసుకొంటాము. ఈ నాటకంలో వివిధ సందర్భాల్లో రాయలు వేరే రాజ్యాలను, కోటలను జయించిన వివరాలు పెద్దన్నాది అష్టదిగ్గజ కవులతో కొలువు తీరిన విధం కళ్లకు కట్టినట్టుగా వివరించారు. చిన్నాదేవితో ప్రణయం తిరుమల దేవితో ప్రణయ కలహం పారిజాతాపహరణం కావ్యరచనకు ప్రేరణ కావడం, గజపతి కూతురు అన్నపూర్ణతో పరిణయం ఘట్టాలను కమనీయంగా వర్ణించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు సమగ్రంగా తెలియజెప్పారు. చివరిలో తన ఆరేళ్ల కొడుకు తిరుమలరాయుడు హత్యగావించ బడ్డప్పుడు అప్పాజీని ముద్దాయిగా నిర్ధారించడం, శిక్షగా అతణ్ణి అంధుణ్ణి చేయాలని తీర్పు చెప్పినప్పుడు రాయలు మౌనంగా వుండడం మొదలైన ఘట్టాలు కరుణ రసస్పోరకంగా వుండి మనసులను విషాద భరితం చేస్తాయి. రాయలు అనారోగ్యంతో 45వ ఏటనే మరణించడం, తన తమ్ముడు అచ్యుతరాయలకే పట్టంగట్టమని, తిమ్మరుసునే మంత్రిగా వుండమనడంతో నాటకం సమాప్తమవుతుంది. కదనరంగంలోనే కాక కవితా రంగంలోనూ సాటిలేని మేటి రాయలు, కవులతో కావ్యాలు రాయించి, వారిని సన్మానించడమే గాక, తానూ స్వయంగా కవై ఆముక్తమాల్యద రచించాడు. ఈ భూమి మీద రాజులు జన్మించారు. మరణించారు. ఇప్పటికీ రాయలను స్మరించుకుంటున్నామంటే అందరిలో లేని ప్రత్యేకత రాయలలో వుంది. తెలుగు భాషాభిమానంతో దేశ భాషలందు తెలుగు లెస్స అని కొనియాడి తెలుగు వారి హృదయాలలో చెరగని స్థానం సంపాదించిన రాయలు చిరస్మరణీయుడు. ఇంత మంచి నాటకం రాసిన అజీజ్ గారు అభినందనీయులు.

పుస్తకం పేరు : శ్రీ కృష్ణదేవరాయలు
రచయిత : ఎస్.డి.వి అజీజ్
పేజీలు :96
వెల :రూ.100/-
ప్రతులకు : ఎస్.అబ్దుల్ అజీజ్, 46/634, బుధవారాపేట, కర్నూలు-518002.

-మందరపు హైమవతి

ఉల్లి మజ్జిగ చారు

కావాల్సిన పదార్థాలు

చిక్కటి మజ్జిగ-1కప్పు
జీలకర్ర-1/2 టేబుల్ స్పూన్
ఉల్లిపాయల తరుగు-1/2 కప్పు
టమాటా తరుగు-1/2 కప్పు
పచ్చిమిర్చి తరుగు-3 టేబుల్ స్పూన్లు
కొత్తిమీర తరుగు-1/4 కప్పు
పసుపు-చిటికెడు
ఉప్పు-రుచికి సరిపడా
పోపుకోసం
ఆవాలు-1/2 టేబుల్ స్పూన్
శెనగపప్పు-1/2 టేబుల్ స్పూన్
మినప్పప్పు-1/2 టేబుల్ స్పూన్
మెంతులు-1/4 టేబుల్ స్పూన్
ఎండు మిర్చి-2
కరివేపాకు రెబ్బలు-5
నూనె- 2 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

ముందుగా ఒక గిన్నెలో మజ్జిగ తీసుకుని అందులో జీలకర్ర వేసి పక్కన పెట్టాలి. స్టౌపై ప్యాన్ పెట్టి నూనె వేసి వేడెక్కిన తర్వాత ఆవాలు, మినపప్పు, శెనగపప్పు వేసి ఎరుపు రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత కొద్దిగా ఉల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, పసుపు, ఉప్పు కూడా వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. అందులో టమాటా ముక్కలు వేసి ఉడికించాలి. టమాటా ముక్కలు పూర్తిగా ఉడికిన తర్వాత స్టౌపై నుంచి పాత్రను దించి చల్లారనివ్వాలి. ఇప్పుడు అందులో మజ్జిగ పోసి బాగా కలుపుకోవాలి. చివరిగా కొత్తి మీర తరుగు, ఉల్లిపాయ ముక్కలతో గార్నిష్ చేస్తే మజ్జిగ చారు రెడీ.

మెంతి మజ్జిగ చారు

మజ్జిగ-5 కప్పులు
కూరగాయ ముక్కలు(బెండకాయ, టమాటా, సొరకాయ, వంకాయ, గుమ్మడికాయ)-2 కప్పులు
పచ్చిమిర్చి-4
అల్లం- చిన్న ముక్క
మెంతి కూర తరుగు-1/2 కప్పు
సెనగపిండి-2 టేబుల్ స్పూన్లు
ఆవాలు-1 టేబుల్ స్పూన్
జీలకర్ర-1 టేబుల్ స్పూన్
మినపప్పు-1టేబుల్ స్పూన్
పసుపు-చిటికెడు
ఇంగువ-2టీ స్పూన్లు
ఉప్పు-రుచికి సరిపడా

తయారుచేసే విధానం

ముందుగా మజ్జిగలో సెనగపిండి వేసి ఉండలు లేకుండా బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. కూరగాయలు, మెంతికూరని కట్‌చేసి కొద్దిగా ఉప్పు, పసుపు వేసి కుక్కర్‌లో ఉడికించుకోవాలి. తర్వాత వీటిని ఒక బౌల్‌లోకి తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌపై ప్యాన్ ఉంచి నూనె వేసి వేడెక్కిన తర్వాత ఆవాలు, మినపప్పు, జీలకర్ర, ఇంగువ, కరివేపాకు రెబ్బలు వేసి పోపు సిద్ధం చేసుకోవాలి. ఇందులో సెనగపిండి కలిపిన మజ్జిగ, ఉడికించి పెట్టుకున్న కూరగాయ ముక్కలు, అల్లం తరుగు వేసి చిన్న పాటి మంటపై పది నిమిషాలు ఉడికించి స్టౌపై నుంచి దించేయాలి. ఈ మజ్జిగ చారు వేడి వేడి అన్నం, చపాతీలు, దోశల్లో టేస్టీగా వుంటుంది.

రుచి

క్యాబేజ్ -కొబ్బరి చారు

క్యాబేజ్ తరుగు-1 కప్పు
మజ్జిగ-2 కప్పులు
బియ్యం, శెనగపప్పు(నానబెట్టినవి)-1 గుప్పెడు
కొత్తిమీర తరుగు-1/4 కప్పు
పసుపు-చిటికెడు
ఉప్పు-రుచికి సరిపడా
పచ్చిమిర్చి-5
కొబ్బరి తురుము-1/4 కప్పు
అల్లం తరుగు-1టేబుల్ స్పూన్
నూనె-2 టేబుల్ స్పూన్లు
ఆవాలు-1 టేబుల్ స్పూన్
కరివేపాకు రెబ్బలు-6

తయారుచేసే విధానం

ముందుగా కుక్కర్ తీసుకుని క్యాబేజ్ తరుగు, కొద్దిగా నీరు పోసి ఉడికించుకోవాలి. మిక్సీ జార్‌లో నానబెట్టిన బియ్యం, శెనగపప్పు, కొత్తిమీర అల్లం కొబ్బరి తరుగు కొన్ని నీరు వేసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. ఇందులో ఉడికించిన క్యాబేజ్‌ని కూడా వేసి మరోసారి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి పాత్ర తీసుకుని స్టౌపై వుంచి నూనె వేసి వేడెక్కిన తర్వాత పోపు సిద్ధం చేసుకోవాలి. ఇందులో మజ్జిగ మిశ్రమాన్ని వేసి 15 నిమిషాలు మరగనిచ్చి స్టౌపై నుంచి దింపేయాలి. కొత్తిమీర తురుగుతో గార్నిష్ చేసి అన్నం లేదా చపాతీలతో రుచి చూడండి.

బుజ్జి స్టార్

హాయ్ ఫ్రెండ్స్ నేనొక టాలీవుడ్ సింగర్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో ఇంతకీ నేనెవరో చెప్పండి?

జ : అంజనా సౌమ్య

ఏమిటది?

చీకటింట్లో జడల దెయ్యం ఏమిటది?



తేడాలు గుర్తిద్దాం

ఈ రెండు బొమ్మల్లో పది తేడాలు ఉన్నాయి. వాటిని గుర్తించి సున్నాచుట్టేయండి.



రంగులు అద్దండి



పదాలు గుర్తించండి

ఇక్కడ కొన్ని ఆహార పదార్థాలు వాటి పేర్లనిచ్చాం. పైనున్న అక్షరాల పట్టికలో ఆ పేర్లు ఎక్కడున్నాయో గుర్తించి పెన్‌తో మార్క్ చేయండి.

T	W	O	T	A	T	O	P	P	G	M	L	S	P
E	D	A	N	O	M	E	L	E	A	E	T	E	C
S	A	Z	Z	I	P	Z	P	A	E	A	K	I	H
S	A	N	D	W	I	C	H	S	T	T	W	R	I
C	Z	F	T							A	A	R	C
S	L	H	O							P	T	E	K
I	V	A	U							P	E	H	E
T	S	N	I							L	R	C	N
O	U	A	L							E	J	R	N
R	G	N	K							M	G	Z	O
R	A	A	L	D	E	P	B	T	E	F	I	G	I
A	R	B	I	Z	P	Y	Z	A	S	R	I	I	N
C	Y	K	M	I	J	I	V	D	L	I	F	S	O
D	M	A	E	R	C	-	E	C	I	E	F	P	H

1. peas
2. ice-cream
3. egg
4. sugar
5. water
6. sandwich
7. pie
8. cherries
9. pizza
10. meat
11. milk
12. chicken
13. apple
14. lemonade
15. potato
16. fish
17. tea
18. onion
19. banana
20. carrot



బొమ్మలు పూరించండి

పిల్లలూ! మీకు బొమ్మలు గీయడమంటే ఎంతో ఇష్టం కదూ! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ ముందుగా బొమ్మల్ని సగం గీసి ఉంచాడు. మీరు మిగిలిన భాగాన్ని జాగ్రత్తగా పూర్తిచేయండే!



కనిపెడదాం?

అగ్గిపుల్లలతో చేసిన ఈ సమీకరణలో ఒక లోపం వుంది. ఒక్క అగ్గిపుల్లని కదిలించి అదెలా సరిచేయవచ్చో మీరే కనిపెట్టండి.



Solution 1:



Solution 2:



రెడ్ పాండా



పిల్లలూ నలుపు తెలుపు కలగలుపు రంగులో వుండే పాండాల గురించి మీకు తెలిసే వుంటుంది. మరి రెడ్ పాండాల పేరెప్పుడైనా విన్నారా?

- ఐలురస్ జాతికి చెందిన క్షీరజాదాల్లో ప్రస్తుంతం జీవనం కొనసాగిస్తున్న ఆఖరి జాతి ఈ రెడ్ పాండా.
- ఇవి తూర్పు హిమాలయ సరిహద్దు ప్రాంతాలు, భారత్, టిబెట్, నేపాల్, బర్మా దేశాలతో పాటుగా నైరుతి చైనాలో ఎక్కువగా కనిపిస్తాయి.
- ఎరుపు గోధుమరంగు బొచ్చు, పొడవాటి తోక, పొట్టి కాళ్లని కలిగుండే ఇవి పెంపుడు పిల్లుల కంటే కాస్త పెద్ద పరిమాణంలో ఆకర్షణీయంగా వుంటాయి.

- ఇవి 50-64సెం.మీ పొడవుంటాయి.
- నల్లని ముక్కు చెవులుతో వింతగా కనిపించే వీటి శరీర ఆకారంతోపాటు 28-59సెం.మీ పొడవుండే తోక భాగం వీటి ప్రత్యేక ఆకర్షణ. తోక సాయంతో ఇవి పెద్ద పెద్ద చెట్లని ఎక్కేస్తుంటాయి.
- ఇవి అతి శీతల ప్రదేశాలతోపాటు వెదురు అడవుల్లో ఎక్కువగా నివాసాలని ఏర్పరుచుకుంటాయి.
- గుడ్లు, పురుగులు, పక్షిపిల్లలతో పాటు వెదురు చిగుర్లు, ఆకులని ఇష్టంగా తింటాయి.
- ఆడ పాండాలు రోజు మొత్తంలో 20 వేల వెదురు చిగుర్లని లాగించేస్తుంటాయి.
- నేలపై అరుదుగా సంచరించే రెడ్ పాండా ఎక్కువగా వెదురు చెట్ల కొమ్మలని అంటిపెట్టుకుని ఉంటాయి.
- రోజు మొత్తంలో ఎక్కువ సమయం ఇవి మేల్కొనే వుంటాయి.
- వసంత రుతువులో గర్భధారణ తర్వాత 114-145 రోజుల మధ్య ఇవి కొత్త వాటికి జన్మనిస్తాయి.
- ప్రస్తుతం వీటి సంఖ్య 10వేలకు చేరుకోవడంతో ఐయుసిఎన్ ద్వారా అంతరించిపోతున్న జాతులుగా ఇవి గుర్తించబడ్డాయి.
- అడవుల నరికివేత, వేటగాళ్ల దాడుల కారణంగా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండడంతో ఆయా దేశాల్లో వీటి రక్షణకు ప్రత్యేక చట్టాలని ఏర్పాటు చేశారు.

పదవికాసం - 58

కూర్పు: రావెళ్ల

1		2			3	4		5
				6				
7			8		9		10	
		11			12	13		
	14					15		
16		17	18		19			20
21			22	23			24	
		25				26		
					28			

ఆధారాలు

అడ్డం

1. ఆకారం లేకపోవడం (4)
3. మున్నుడి (4)
7. తగవు (2)
8. తప్పుకొను (3)
10. ప్రతి ఒక్కరికీ (2)
11. కట్టి పెట్టులో సగమే వుంది (2)
12. నిక్కరు (2)
14. తోక తెగిన భాగాలు (2)
15. సిగ్గు తోడిది (2)
17. చాగంటి సోమయాజులు పొట్టిగా (2)
19. క్షేమం (2)
21. శూన్యం (2)
22. రాజ భవనం (3)
24. తొమ్మిది అంగులాల కొలత (2)
27. బాగా పొట్టివాడు (4)
28. ముగ్గు (4)

నిలువు

1. మరీ పేదవాడు (4)
2. కోరిక ఉన్నవాడు (2)
4. దున్నడం (2)
5. మోసగత్తె (4)
6. అల్లరి (2)
8. వాగుడు (2)
9. చూపు లేకపోవడం (2)
11. నాస్తికవాదం తిరగభిడింది (3)
13. విజృంభించు (3)
16. సరిగమల్లో మొదటి నాలుగు (4)
18. అనవసరమైన ప్రసంగం (2)
19. శరం (2)
20. తల్లి చెల్లెలు (2)
23. తోక (2)
25. బాగా పండు (2)
26. ధూమం (2)

సుడోకు

3	1	6	4	2				7
	2		1			9		
8	4	9			6	1		
				9				5
	5		2		4			
						4	1	9
			7	1				2
				6		7		8
6	9		8			5		

గతవారం జవాబులు

3	6	5	4	1	7	9	8	2
1	2	8	6	9	5	3	4	7
4	7	9	8	2	3	1	5	6
8	9	7	5	3	2	6	1	4
2	1	6	9	4	8	5	7	3
5	3	4	7	6	1	2	9	8
7	5	3	1	8	6	4	2	9
6	4	1	2	7	9	8	3	5
9	8	2	3	5	4	7	6	1

1 క్రై		2 కా	3 కం		4 పొ	లం		5 కా
6 క	7 రం		ద		లు		8 వా	ణి
	9 గం	10 ధ	కం		11 సు	12 ద్దు	లు	
13 జా		ర		14 రా		ప		15 దు
16 తీ	వ్రం		17 దో	పి	డి		18 డా	బా
యం		19 తీ		డి		20 దిం		రా
	21 వై	క	22 ల్యాం		23 ఉ	డు	24 ము	
25 పూ	రి		వ		డు		26 క్తి	27 ర
రు		28 త	క్రై		29 కు	ర్తా		వం

బొమ్మలేయాలి.. రంగులద్దాలి... అయితే అది కాగితం మీద కాదు. అలా అని కేన్వాస్ పరిచి కాదు. వీధి గోడలు, మలుపుల్లో వారి ఊహలు రూపు తొడగాలి. పక్కనే ఉన్న ప్రకృతి చిత్రంతో కలగలసి కొత్త విచిత్రంగా వెల్లివిరియాలి. స్ట్రీట్ ఆర్ట్ అంటే ఇదే. అదే వీధుల్లోకెక్కితే.. రోడ్లెంట పరుగులు తీస్తే కనిపించేదిదే. కళాకారుడి ఊహాశక్తి ఎంత తెలివిగా ఇలా బొమ్మ పోసుకుందో చూడండి.

వీధి చిత్రాలు

తీగ జలపాతం

భలే సెట్ వేశారే అని ఈ జలపాతాన్ని చూసి అనుకోకండి. ఇది సహజసిద్ధంగా ఏర్పడిందే. రొమేనియాలోని అనీనా పర్వతాల్లోని బిగార్ జలపాతమిది. వాగో సెలయేరో మంద్రంగా మెత్తగా ఇలా జాలువారడం లేదు. భూగర్భ జలాలు ఉబికి వచ్చి ఇలా ధార కడతాయి. నాచు వల్ల ఇలా సన్నటి ధారలుగా చీలి ఇలా తీగలుగా పడుతుంటాయి.





Check List			
Book Number	KNSR02B166	Date	03/05/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	Prathyu	Pages	29